# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

గ్రామాల్లోని రైతు కూలీలతో పాటు మున్సిపాలిటీల్లోని రైతు కూలీలనూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలోకి తీసుకు రావాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద గ్రామాల్లోని రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చి, మున్సిపాలిటీల పరిధిలోని రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. భూమి లేని రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రైతు ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తులను స్వీకరించింది. గ్రామాల్లోని రైతు కూలీలకు ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని పేర్కొంటూ నారాయణపేటకు చెందిన గవినోళ్ళ శ్రీనివాస్ అనే వ్యక్తి ఈ పిటిషన్ వేశారు. రాష్ట్రంలో 129 మున్సిపాలిటీలు ఉన్నాయని, ఈ మున్సిపాలిటీలలో 8 లక్షల మందికి పైగా రైతు కూలీలు ఉన్నారని పిటిషనర్ తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ హైకోర్టుకు తెలిపారు. గ్రామాల్లోని రైతు కూలీలకు ఈ పథకం ఇచ్చి, పట్టణ కూలీలకు ఇవ్వకపోవడం సరికాదన్నారు. రైతు కూలీలు ఎక్కడ ఉన్నా సమానంగా చూడాలన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మార్గదర్శకాలు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: 'అందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేడు ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు స్థలం ఇవ్వనున్నారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు. పదేళ్ల కాల పరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్టు వివరించారు. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలకు రూపకల్పన చేశారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకే ఉచిత ఇంటిస్థలం కేటాయిస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు రాష్ట్రంలో ఇంకెక్కడా ఇంటిస్థలం, సొంత ఇల్లు ఉండకూడదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లో లబ్ధిదారులుగా ఉండరాదని తెలిపారు. రెవెన్యూ మంత్రి చైర్మన్‌గా ఏర్పాటైన కమిటీ ఈ అందరికీ ఇళ్లు పథకాన్ని పర్యవేక్షిస్తుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పురపాలక, హౌసింగ్ శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు ఈ కమిటీలో సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయానికి అధికారుల కమిటీని కూడా నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# స్మృతి మంధానాకు ఐసీసీ వన్డే మహిళా క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు

జూన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఇండియా 3-0 తేడాతో గెలవడంలో స్మృతి కీలకంగా నిలిచింది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో.. తుది వన్డేల్లో సెంచరీతో చెలరేగింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి తన సత్తా చాటిందామె. మహిళ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో .. స్మృతి మంధానా కొత్త స్టాండర్డ్‌ను నెలకొల్పింది. ఓ క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. 2024లో ఆమె 13 మ్యాచుల్లో 747 రన్స్ చేసింది. దీంతో మహిళల వన్డేల్లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మంధానా.. లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచింది. లౌరా వోల్వార్డ్ 697, టమ్మీ బీమౌంట్ 554, హేలే మాథ్యూస్ 469 రన్స్‌తో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. మంధానా 57.86 సగటుతో బ్యాటింగ్ చేసింది. ఆమె స్ట్రయిక్ రేట్ 95.15గా ఉంది. దూకుడు ఆటతీరుతో ఇండియన్ టాప్ ఆర్డర్ బ్యాటర్లలో ఆమె ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నది. గత ఏడాది స్మృతి మంధానా.. నాలుగు వన్డే సెంచరీలు నమోదు చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదో కొత్త రికార్డు. 2004లో వన్డేల్లో వందకుపైగా బౌండరీలను బాదింది. వీటిల్లో 95 ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.

# కాంగ్రెస్ తెచ్చిన పెట్టుబడులు చూసి మనకు కడుపు మంట అంటున్నారని ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో వాస్తవం కూడా అంతే ఉంటుందన్నారు. ప్రజల సొమ్ముతో హోర్డింగ్స్ పెడుతున్నారని ఆరోపించారు. అందులో మా బొమ్మలతో మీకేం పని... మీ బొమ్మలు పెట్టుకోండని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతనైతే వారు చెప్పిన పెట్టుబడులు ఎప్పుడు వస్తాయో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పని కంటే... ఎక్కువ పని చేస్తే రేవంత్ రెడ్డికి సన్మానం చేస్తామన్నారు. నిన్న కొడంగల్?లో ఒకే ప్రసంగంలో రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి రెండు మాటలు మాట్లాడారన్నారు. అపరిచితుడు సినిమాలో రాము, రెమోలా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. రైతు భరోసా డబ్బులు రేపు తెల్లారేసరికి పడతాయని మొదట చెప్పారని, ఆ తర్వాత కాసేపటికే ఈ నెల 31 అని మాట మార్చాడన్నారు. కాంగ్రెస్ నేతల మాటలకు గ్యారెంటీ లేదన్నారు. ఓట్ల కోసమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అంటున్నారని ఆరోపించారు.

### తెలంగాణ నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి..

200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం వల్ల తెలంగాణ సాగునీటి ప్రయోజనాలు హరించబడతాయని హరీశ్‌రావు అన్నారు. విభజన చట్టం ప్రకారం గోదావరి-కృష్ణా బోర్డుల అనుమతులు తప్పనిసరిగా ఉన్నా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టడం చట్ట ఉల్లంఘించడమే అని స్పష్టం చేశారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రాజెక్టుకు నిధుల కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెండు లేఖలు రాయడం పట్ల హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసే ప్రణాళికల అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండటం శోచనీయమని అన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు అనుమతి రావడానికి కేంద్రం 6 నెలలుగా జాప్యం చేస్తోందని తెలిపారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ జారీపై కేంద్రం జోక్యం అవసరమని అభిప్రాయపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులపై కేంద్రం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లేఖలో హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిపారు. మిషన్ కాకతీయ, చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యామ్‌ల ద్వారా సాగునీటి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని చెప్పారు. వరద జలాల వినియోగం కోసం కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు 1 టీఎంసీ నీరు ఎత్తిపోసే ప్రణాళికకు అనుమతులు ఇంకా లభించలేదని అన్నారు. గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అనుమతుల సాధనలో విఫలమవ్వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం అవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు తక్షణ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే చర్యలు చేపట్టడంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించాలని కోరారు.

### యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నాం: తెలంగాణ ఉన్నత విద్యామండలి

వీసీల నియామకంలో యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యూజీసీ మార్గదర్శకాలు ప్రైవేటీకరణను ప్రోత్స హిస్తున్నాయని ఆరోపించారు. యూజీసీ మార్గదర్శకాలు సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయన్నారు. వర్సిటీలు స్వతంత్రంగా ఉండాలన్నారు. ఈ అంశంపై ఒక కమిటీని వేసుకున్నామని, కమిటీ ఇచ్చే రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. వర్సిటీల్లో ఖాళీల భర్తీపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. కాగా, రాష్ట్రాల పరిధిలోని విశ్వ విద్యాలయాల మార్గదర్శకాల్లో మార్పుల చేస్తామంటూ యూజీసీ రాష్ట్రాలకు ప్రతిపాదనలు పంపించింది. వీటి ప్రకారం వీసీలను నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లభిస్తుంది.

## సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసు... మరోసారి స్పందించిన ఫడ్నవీస్

కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఆశించినట్లుగా భారతీయ సాక్ష్యాధార వ్యవస్థను అమలు చేసిన మొదటి రాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచిందని ఫడ్నవీస్ అన్నారు. మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఈ వాహనం ఏ ఘటన జరిగినా ఆ కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తుందన్నారు. ఇప్పుడు ఆధారాలను ఎవరూ తారుమారు చేయలేరని వెల్లడించారు. ఈ వ్యాన్లను అన్ని పోలీస్ స్టేషన్‌లలో అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు.

# మహా కుంభమేళా సందర్భంగా గంగా నదిలో మునిగితే పేదరికం తొలగిపోతుందా? ఖర్గే

బీజేపీ నేతలు పవిత్ర స్నానాలు ఆచరించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్రంగా విమర్శించారు. వారు గంగా నదిలో మునిగితే దేశంలో పేదరికం తొలిగిపోతుందా? ఆకలితో ఉన్నవారి కడుపులు నిండుతాయా? అని ప్రశ్నించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జరిగిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధన్' సభలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు. 'నేను ఎవరి విశ్వాసాన్ని ప్రశ్నించాలనుకోవడం లేదు. ఎవరైనా తప్పుగా భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నా. అయితే నాకు చెప్పండి. ఒక పిల్లవాడు ఆకలితో చనిపోతున్నప్పుడు, స్కూల్‌కు వెళ్లనప్పుడు, కార్మికులకు వారి బకాయిలు అందనప్పుడు, అటువంటి సమయంలో ఈ వ్యక్తులు (బీజేపీ నేతలు) వేల రూపాయలు ఖర్చు చేసి (గంగా నదిలో) మునగడానికి పోటీ పడుతున్నారు. ఫొటోల్లో బాగా కనిపించే వరకు వారి స్నానాలు కొనసాగుతాయి' అని విమర్శించారు. కాగా, ఇలాంటి వ్యక్తులు దేశానికి మేలు చేయలేరని మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. 'దేవుడిపై మాకు విశ్వాసం ఉంది. ప్రజలు ప్రతిరోజూ ఇంట్లో పూజలు చేస్తారు. అందరు మహిళలు పూజ తర్వాత తమ ఇళ్ల నుంచి బయటకు వస్తారు. ఎటువంటి సమస్య లేదు. కానీ మతం పేరుతో పేదలు దోపిడీకి గురవుతున్నారన్నది మా సమస్య' అని అన్నారు. అయితే ఖర్గేకు ముందు మాట్లాడిన రాహుల్ గాంధీ కూడా బీజేపీపై మండిపడ్డారు. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ, అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వేషంతో కోట్లాది మంది హిందువుల విశ్వాసంపై దాడి చేస్తున్నదని ఆరోపించారు. మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరే ఇతర మత విశ్వాసం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారా? అని తాను సవాల్ చేస్తున్నానని అన్నారు.

# రైతులు కన్నీరు పెట్టినా కనికరించలేదు.. జగన్‌పై నిమ్మల ఫైర్

మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని తెలిపారు. పోలవరం నిర్మాణ పనులు మొత్తం ఆపివేస్తే.. ఇప్పుడు చంద్రబాబు మళ్లీ ఊపిరి పోశారన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను ఇటీవల చంద్రబాబు సందర్శించారని.. ఉత్తరాంధ్ర, రాయలసీమకు నీరు ఇవ్వాలని చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు.

టైం బాండ్ పెట్టుకుని మరీ...

ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా కొంతవరకైనా నీరు ఇచ్చేలా పనులు చేస్తున్నారన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు పూర్తి చేసి 2025 జులైకు ఉత్తరాంధ్రకు నీరు ఇవ్వనున్నారని తెలిపారు. రూ.1050 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు అన్ని అనుమతులు ఇప్పించారన్నారు. బాటిల్ నెక్‌పై సమీక్ష చేసి పురుషోత్తం పట్నం మీదుగా ఉత్తరాంధ్రకు నీరు ఇస్తామని.. దీనిపై అధికారులతో సమీక్ష చేసి పలు సూచనలు చేశామన్నారు. గత వైసీపీ పాలనలో పార మట్టి, కట్ట సిమెంట్ కూడా వేయలేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అన్ని విధాలా అన్యాయం చేసిన ఘనుడు జగన్‌మోహన్ రెడ్డి అంటూ విరుచుకుపడ్డారు. నిర్ణీత టైం బాండ్ పెట్టుకుని మరీ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇంకా పోలవరం గురించి వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు సారథ్యంలో డయా ఫ్రం వాల్ నిర్మాణం చేస్తే.. జగన్ జమానాలో అదే డయా ఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేశారన్నారు. అసెంబ్లీలో పోలవరం ప్రాజెక్టు గురించి అడిగితే వైసీపీ నేతలు చెప్పకుండా




పారిపోయారని వ్యాఖ్యలు చేశారు.

అందరికీ ఇళ్లు పథకం గైడ్‌లైన్స్.. మీరు అర్హుల్లో కాదో చెక్ చేసుకోండి

కుర్చీ కోసం రాజకీయ డ్రామాలు..

జగన్ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. కుర్చీ కోసం జగన్ రాజకీయ డ్రామాలు ఆడారన్నారు. 2019-24 మధ్య ఎన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మాణం చేశారని ప్రశ్నించారు. పోలవరం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్‌లో నీరు ఉంటేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఏపీ చరిత్రలో సీఎంగా జగన్ చేసినంత దగా ఎవరూ చేయలేదన్నారు. ఈ యేడాది డిసెంబరు నాటికి డయా ఫ్రం వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. 2027 చివరి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు సాగు, తాగు నీరు ఇస్తామన్నారు. చింతలపూడి ప్రాజెక్టును కూడా అటకెక్కించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల, నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందన్నారు. ఇప్పుడు ఉన్న అడ్డంకులను అధిగమించి పనులు పూర్తి చేస్తామన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. కృష్ణా, గోదావరి నదులకు ద్రోహం, దగా చేసిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. విభజన చట్టం ప్రకారం మనకు నీరు, ప్రాజెక్టుల వాడకంపై ఒప్పందం జరిగిందని తెలిపారు.

ఆచితూచి నిధులు...

జగన్ ప్రభుత్వంలో 2023 సంవత్సరంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేంద్రం నుంచి వచ్చిన సూచనలను పట్టించుకోలేదన్నారు. జగన్ తన కేసుల కోసం తెలుగు ప్రజలు భవిష్యత్తును తాకట్టు పెట్టారన్నారు. ప్రజల హక్కులను హరించే విధంగా జగన్ వ్యవహరించారన్నారు. విభజన చట్టం ప్రకారం నిధులు, నియామకాలు ఉన్నా జగన్ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో తప్పకుండా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. 14 లక్షల కోట్లు అప్పులు పెట్టి గత పాలకులు వెళ్లారని.. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెడతామన్నారు. అన్నీ పూర్తి చేయాలని ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వానికి ఉన్నాయని తెలిపారు. 2014-2019 మధ్య అభివృద్ధికి నిధులు సీఎం చంద్రబాబు వెంటనే ఇచ్చేవారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఇప్పుడు ఆచితూచి చంద్రబాబు నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి కొంత సమయం పడుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# యువగళం పాదయాత్ర.. అరుదైన జ్ఞాపకం

మొదటి పేజి తరువాయి

యువగళం పాదయాత్ర తనకు జీవితకాలం గుర్తుండిపోయే అరుదైన జ్ఞాపకమన్నారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాలు, 97 నియోజకవర్గాలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3132 కిలోమీటర్లు సాగిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు పూర్తైందన్నారు. నాటి పాలకులు పాదయాత్ర ఆపడానికి చెయ్యని ప్రయత్నం లేదన్నారు. మైక్ వెహికల్ సీజ్ చెయ్యడం దగ్గర నుంచి వాలంటీర్లను అరెస్టు చేయడం వరకూ అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారని గుర్తుచేసుకున్నారు. నాటి పాలకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రజలు చూపించిన ప్రేమ తనను మరింత దృఢంగా మార్చిందన్నారు. పాదయాత్ర ప్రతి అడుగులో ప్రజల కష్టాలు చూశానని.. ఆ రోజు చూసిన కన్నీటి గాధలు నేటికీ గుర్తున్నాయన్నారు. ఇచ్చిన ప్రతి హామీ గుర్తుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షకు తగ్గట్టుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. హామీలు అన్ని క్రమ పద్ధతిలో అమలు చేస్తున్నామన్నారు. యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా- పరోక్షంగా భాగమైన ప్రతి ఒక్కరికీ, తనను ఆదరించిన ప్రజలకు మంత్రి నార లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అందరికీ ఇళ్లు పథకం గైడ్‌లైన్స్.. మీరు అర్హుల్లో కాదో చెక్ చేసుకోండి

### టీడీపీ నేతల సంబరాలు...

అమరావతి: మరోవైపు యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి రెండు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో కేంద్ర



కార్యాలయంలో నేతలు , కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జీవీ రెడ్డి,అశోక్ బాబు తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల బ్రహ్మం మాట్లాడుతూ.. నారా లోకేష్‌ను చూస్తే వైసీపీ నేతల వెన్నులో వణుకు పుడుతుందన్నారు. పాదయాత్ర ప్రారంభించేటప్పుడు అవహేళన చేసిన వైసీపీ నేతలకు పాదయాత్ర పూర్తయ్యే నాటికి భయం ఏర్పడిందన్నారు. తండ్రి, తాత ముఖ్యమంత్రులుగా ఉన్న నారా లోకేష్ ఎక్కడ అధికార దర్పం ప్రదర్శించలేదని తెలిపారు. ఈరోజు కూటమి గెలుపులో నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు.

తొలిరోజే చెప్పి..చేసి చూపించారు: భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

నారా లోకేష్ పాదయాత్ర ప్రజలకు ఒక భరోసా కల్పించిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చో పెడతామని పాదయాత్ర తొలి రోజే చెప్పి.. చేసి చూపించిన నేత లోకేష్ అని కొనియాడారు. ఆనాడు కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక ధైర్యం భరోసా కల్పిస్తూ పాదయాత్ర సాగిందన్నారు.

### నేనున్నానంటూ భరోసా: జీవీ రెడ్డి

ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నారా లోకేష్ పాదయాత్రతో ఒక భరోసా ధైర్యం ఏర్పడిందని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు.ర పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే పనిలోనే లోకేష్ ఉన్నారన్నారు. టీడీపీ కార్యకర్తలకు చిన్న కష్టం వచ్చినా నేనున్నానని

# మీ పథకాలకు ఏ పేరైనా పెట్టుకోండి.. వాటి జోలికి వస్తే.. జాగ్రత్త

మొదటి పేజి తరువాయి



సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు.

### జగన్ కేసులపై సుప్రీం తాజా నిర్ణయం ఇదీ..

### ఇంత దుర్మార్గమా?

"మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు.

### గద్దర్‌కు ఎట్లా ఇస్తారు..

పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని హితవుపలికారు. గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డులిస్తామని ప్రశ్నించారు. ఎంత మంది బీజేపీ కార్యకర్తలను మట్టు పెట్టారో తెలియదా అని అన్నారు. వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తే... నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో... ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఫిజికల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ స్థానం ఇదే... సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

### వైసీపీ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు..

నీతి అయోగ్ ఇచ్చిన నివేదిక ఏపీ ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందనేది వివరించిందని అన్నారు. 2014-2015 నుంచి 2022-2023 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నీతి అయోగ్ సమీక్షించిందని అన్నారు. ఫిజికల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ చివరిలో ఉందని నీతి ఆయోగ్ చెప్పిందని గుర్తుచేశారు. ఏపీకి కనీసం అప్పు తీసుకునే అర్హత కూడా లేకుండా గత జగన్ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. కనీసం చేసిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అభివృద్ధి పనులపై ఎక్కువ నిధులు ఖర్చు చేయాలని చెప్పారు. అప్పులు చేసి పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయన్నారు. అప్పు చేస్తే తిరిగి చెల్లించే శక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లేదని చెప్పారు. పన్నులు పెరుగుతాయి, అప్పులు చేయాల్సి వస్తోందని అన్నారు. అందుకే వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో వచ్చిన ఆదాయం ఏం చేశారో తెలియదని సీఎం చంద్రబాబు అన్నారు.

### సంపద సృష్టించాలి..

"ఆర్థిక పరిస్థితి చూసి.. ఆ రాష్ట్ర పరిస్థితి చెప్పగలం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే సంక్షేమం, అభివృద్ధి. ఏ రాష్ట్రమైనా బాగుపడాలంటే సంపద సృష్టించాలి. ఆదాయం పెంచి.. సంక్షేమానికి డబ్బు కేటాయించాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే.. ప్రజలకు ఇబ్బందులు తప్పవు. వైసీపీ పాలనలో వృద్ధి రేటు సగానికి పైగా పడిపోయింది. నేను గతంలో చెప్పిన విషయాలను ఇప్పుడు నీతి ఆయోగ్ ధ్రువీకరించింది. వెంటిలేటర్‌పై ఉండే ప్రభుత్వాన్ని వెంటిలేటర్ తేసేశాం. కానీ పరిగెత్తే పరిస్థితి లేదు. ఆదాయం పెరగాలి..అందుకనుగుణంగా పనిచేస్తున్నాం. డేట్ రీ షెడ్యూల్‌కు వెళు_న్నాం. ఇప్పుడు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. ఆదాయం , తలసరి ఆదాయం పెరగాలి. కానీ తలసరి అప్పు పెరిగింది. వైసీపీ ప్రభుత్వం చేసిన దుర్మార్గం ఇది. నేను మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశాను. కానీ ఈసారి పరిస్థితి ఎప్పుడు లేదు. ప్రజలు అందరికీ చెబుతున్నా...కొంత ఆలస్యం అయింది...అందరు అర్థం చేసుకోవాలి.



కేంద్ర ప్రభుత్వం. ఆదుకోబట్టి కొంతవరకు నిలబడ్డాం. 2019లో టీడీపీ గెలిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు. నేను ఢిల్లీ వెళ్తే చాలామంది అధికారులు మీరు ఆర్థికంగా నిలవడగలుగుతారా? అని అడిగారు. దీనిని రివైవ్ చేస్తాం.. త్వరలోనే గాడిలో పెడతాం." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### అప్పు తెచ్చి వడ్డీలు కట్టారు..

"అప్పులు తెచ్చి జల్సాలు చేశారు.. ఆదాయం ఎలా పెరుగుతుంది. గత ఐదేళ్లలో వచ్చిన ఆదాయం ఏం చేశారో తెలియదు. మంచి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి పడేశారు. ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టేశారు. తెచ్చిన అప్పులో కనీసం 50శాతం క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు పెట్టాలి. వైసీపీ హయాంలో అప్పు తెచ్చి వడ్డీలు కట్టారు. గత ఐదేళ్లలో కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ 11.6శాతానికి చేరింది. స్టేట్ ఓన్ రెవెన్యూ గ్రోత్ రేట్ పడిపోతూ వస్తోంది. అప్పు తీర్చలేని పరిస్థితికి తెచ్చారు. ఏపీని శ్రీలంక చేస్తున్నారని అప్పుడే చెప్పాను" అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు: చంద్రబాబు

ఆర్టీజీఎస్‌పై ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటిలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలని చెప్పారు. ఏఐను కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని అన్నారు. టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు అందిస్తుందన్నారు. ఆర్టీజీఎస్‌తో అన్ని శాఖల డేటా అనుసంధానం చేస్తామని వివరించారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్ ప్రవేశపెడతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# గొప్ప హిందూత్వవాది శ్రీ కృష్ణదేవరాయలు

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 27: దక్షిణ ప్రాంతాన్ని ఏక ఛత్రాధిపత్యంగాఏలిన శ్రీకృష్ణదేవరాయల554వ జయంతి సందర్భంగా వేంపల్లి భాజపా నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన చేసినసమావేశంలో భాజాపా జిల్లా ప్రధానకార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ స్వతహాగా కన్నడిగుడు అయిన శ్రీ కృష్ణదేవరాయలు దేశ బాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన మహనీయుడు అని అన్నారు.ఆముక్త మాల్యాద గ్రందాన్ని రచించారాని చెప్పారు.ఐతే గత ప్రభుత్వం జీవో నెంబర్ 80తీసుకువచ్చి తెలుగు మధ్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసారని అన్నారు. రాయల కాలం లో రాయలసీమ రాతనాల సీమ గా వెలుగొందిందని అన్నారు. భవితరాల వారికి మన దేశ సంస్కృతి సంప్రదాయాలు గుర్తుండేలా అనేక దేవాలయాలను నిర్మించిన గొప్ప హిందూత్వవాది శ్రీ కృష్ణదేవరాయలు అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, భాజపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, చరణ్ రంగారెడ్డి, ప్రసాద్, సూరి తదితరులు పాల్గొన్నారు

# నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల (కదిలించే వార్త) జనవరి 27: హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలోని వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇది ప్రజల ప్రభుత్వం..ప్రజల మంచి కోరే ప్రభుత్వం..

## యువగళం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 27: ఇది ప్రజల ప్రభుత్వం..ప్రజల మంచి కోరే ప్రభుత్వం..పాలనను ప్రజల ముంగిటికి తీసుకువచ్చిన మంచి ప్రభుత్వం.. ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా వచ్చి చెప్పుకుని, పరిష్కరించుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ ప్రజావేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. రాష్ట్రం నలుమూల నుంచి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజలతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నాను, వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఆర్జీలను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించాలని ఫోన్‌లోనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశాను, ప్రతిక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా..కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. సరిగ్గా ఇదే రోజున రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడింది.





ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా...జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించారు. యువగళం పాదయాత్రకు 2 సంవత్సరాలు అయిన సందర్భంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువగళం వార్షికోత్సవ వేడుకల్లో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరలోకం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ టి యు యస్.యస్.సి స్టడీ మెటీరియల్ పంపిణీ





సింహాద్రిపురం (కదిలించే వార్త) జనవరి 27: పదవ తరగతి విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులు కావడానికి ఎస్ టి యు ఏపీ అకాడమిక్ కమిటీ తయారు చేసిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ను రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి అంగడి నాగేంద్ర,జిల్లా ఉపాధ్యక్షులు కె, విజయ్ భాస్కర్ రెడ్డి జిల్లా అకడమిక్ కన్వినర్ విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బి.టెక్ రవి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోదరుడు మారెడ్డి మాధవరెడ్డి సౌజన్యంతో సింహాద్రిపురం మండలం లోని ఎనిమిది ఉన్నత పాఠశాల లలోని 300 మంది విద్యార్థుల కు సింహాద్రిపురం మండల విద్యాశాఖధికారులు 1,2 ఎం ఓబులేసు , బి ప్రభుదాస్ గార్లు మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఏపీ అకాడమిక్ కమిటీ వారు తయారుచేసిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇందులో అన్ని సబ్జెక్టులకు సంబంధించి అకాడమిక్ స్టాండర్డ్ ప్రకారం తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు మరియు కనీస మార్కులు పొందేలా ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలతో రూపొందించడం జరిగిందని, ఏ బి సి డి గ్రేడ్ విద్యార్థులకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా కలదని పేర్కొన్నారు. వచ్చే ఎస్ఎస్సి ఫలితాల్లో 100% ఫలితాలు సాధించడానికి అందరూ కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఎస్ టి యు నాయకులు అంగడి నాగేంద్ర, కె. విజయ భాస్కర్ రెడ్డి,కె విజయవర్ధన్ రెడ్డి, సి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా అంధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ





పులివెందుల (కదిలించే వార్త) జనవరి 27: శ్రీకృష్ణదేవరాయల 554 వ జయంతిని పురస్కరించుకొని పులివెందులలోని శ్రీ వీరనారాయణ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న అంధుల ఆశ్రమంలో పులివెందుల శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు పండ్లు పంపిణీ చేశారు. శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమ చైర్మన్ అనిమేల రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. అంతకుముందు ఉదయం పూలంగల సర్కిల్లోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో కార్తీక్, ఓం ప్రకాష్, అంబకపల్లి బాబు, నక్క విజయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బాలయ్యకు కళారంగంలో పద్మ భూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా మండల కన్వీనర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్

## నిన్నటి వరకు జై బాలయ్య ఇప్పుడు పద్మభూషణ్ బాలయ్య

చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 27: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గ చిలమత్తూర్ మండల పరిదిలో స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు ముద్దుల తనయుడు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సాక్షాత్తు తెలుగు ప్రజల దేవుడు హిందూపురం శాసన సభ్యులు"శ్రీ నందమూరి బాలకృష్ణ"కి కళల





విభాగంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మభూషణ్ అవార్డును ప్రకటించిన సందర్భంగా చిలమత్తూరు మండలంలో ఎన్టీఆర్ విగ్రహానికి మరియు డా"బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకోవడం జరిగినది.రామారావు నట వారసుడిగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన నందమూరి బాలకృష్ణ.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.ఆయన నట వారసుడిగా జానపద,సాంఘిక, పౌరాణిక,చారిత్రక,సైన్స్ ఫిక్షన్, సోషియో ఫాంటసీ వంటి చిత్రాలలో నటించి టాలీవుడ్ చిత్ర సీమలో 50 ఏళ్ల నట ప్రస్థానం పూర్తి చేసుకున్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం అందుకుని తన వంతు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరోవైపు బసవ తారకం ఇండో అమెరికన్ హాస్పటల్ చైర్మన్‌గా బాలయ్య సేవలు నిత్యం కొనియాడబడుతుంటాయి.అతి తక్కువ ధరకే క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందిస్తూ ఓ హీరోగా, ప్రజా ప్రతినిధిగా ఉన్నడు.తన వంతు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### వాస్తవానికి ఆయనకు ఈ అవార్డు ఎప్పుడో రావాల్సింది



ఈ నేపథ్యంలో బాలయ్య సినీ, రాజకీయ, సేవా రంగాల్లో చేస్తోన్న సేవలను గుర్తిస్తూ 2025 సంవత్సరానికిగానూ బాలయ్యను ఏపీ ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారానికి నామినేట్ చేసింది.వాస్తవానికి ఆయనకి ఈ అవార్డు ఎప్పుడో రావాల్సి ఉండగా.. చాలా ఆలస్యమైందని నందమూరి అభిమానులు భావిస్తున్నారు.నిన్నటి రోజున రిపబ్లిక్ డేని పురస్కరించుకుని ప్రకటించిన పద్మభూషణ్ అవార్డులలో బాలయ్య పేరు ఉండటంతో నందమూరి అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.బాలయ్య ఫ్యాన్స్ పెద్ద ఎత్తున పటాసులతో రోడ్డుషో నిర్వహించి జై బాలయ్య అంటూ...బాలయ్యకు అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగా రెడ్డి,స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్ట్ బేకరి గంగాధర్, తిప్పారెడ్డి,అశ్వర్థప్ప, నందీశప్ప,పార్లమెంట్ నాగేంద్ర,గౌరీ శంకర్,యూత్ లెజెండ్ మల్లికార్జున, యన్.బి.కె మూర్తి, కోడికొండా బాలాజీ,శ్రీదేవి,మాజీ సర్పంచ్ చెన్నమ్మ,వీరాపురం లక్ష్మీదేవమ్మ,బాబు రెడ్డి, నారాయణస్వామి, రాజు,భాస్కర, మొరసలపల్లి అంజి,కోడూరు సోము,విశ్వనాథ్ రెడ్డి,నాగరాజు, బ్రహ్మానందరెడ్డి, సోమశేఖర్, శివ,టీడీపీ సీనియర్ నాయకులు,ప్రజలు బారి సంఖ్యలో పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





పరకాల (కదిలించే వార్త) జనవరి 27: హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఇందుకోసం ఆర్థిక చేయూతను అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాల గ్రూపులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. సంగెం మండలంలో మినీ ఇండస్ట్రియల్ పార్క్ లో ఏర్పాటు చేసి తద్వారా మహిళా గ్రూప్ సభ్యులకు ట్రైనింగ్ ఇప్పించి, మార్కెటింగ్ నైపుణ్యాలు నేర్పించి, వారు తయారు చేసిన ఉత్పత్తులను స్థానికంగా రాష్ట్రవ్యాప్తంగా విక్రయించుటకు తగుప్రణాళికలు చేస్తున్న మన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఆత్మకూర్ గ్రామాన్ని సోలార్ విద్యుత్ ఉత్పత్తి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఆత్మకూర్ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సోలార్ విద్యుత్ ద్వారా ఇంటింటికి విద్యుత్ సరఫరా, వ్యవ సాయ మోటార్లకు కూడా సౌర విద్యుత్ ఇవ్వడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సోలార్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా నాణ్యమైన సౌర విద్యుత్ అందుతుందని అన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సభ్యులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఆత్మకూరులో 1825 గృహ సర్వీసులకు సుమారు 20 కోట్ల అంచనా వ్యయం తో సోలార్ పవర్ ప్యానెల్ ద్వారా ప్రభుత్వం 100% సబ్సిడీతో ఇస్తున్న అప్లికేషన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వినియోగదారులతో కలిసి ప్రారంభించారు.

# నేటి పాలకులకు శ్రీకృష్ణదేవరాయల ఆదర్శం

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 27: నేటి పాలకులందరూ శ్రీకృష్ణదేవరాలను ఆదర్శవంతంగా తీసుకొని పరిపాలించాలని కడప జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతిని పురస్కరించుకుని వేంపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయల వారి చేతపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం హరి ప్రసాద్ మాట్లాడుతూ 500 సంవత్సరాల పూర్వమే శ్రీకృష్ణదేవరాయలు అద్భుతమైన పాలన సాగించి ప్రజలందరి మండలాలను త్వరగ ఉన్నారని పేర్కొన్నారు అంతేకాక తెలుగుజాతికి తెలుగు భాషకు తెలుగు కవులకు ఆయన చేసిన సేవ ఎనలేనిదని వెల్లడించారు అప్పట్లోనే రాయల కాలంలో వీధులలో ముత్యాలు రత్నాలు రాష్ట్ర స్వస్తీర్ణం సాధించారు అర్థమవుతుందని ఆయన వివరించారు నేటి పాలకులు ఆయనను విస్మరించడం తగదన్నారు. తెలుగు భాష పట్ల ఎంతో మక్కువ కలిగిన శ్రీ కృష్ణదేవరాయలు దేశ బాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన మహనీయుడు అని అన్నారు.ఆముక్త మాల్యాద గ్రంధాన్ని రచించారాని చెప్పారు.ఐతే గత ప్రభుత్వం జీవో నెంబర్ 80తీసుకువచ్చి తెలుగు మాధ్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసారని అన్నారు. రాయల కాలం లో రాయలసీమ రాతనాల సీమ గా వెలుగొందిందని అన్నారు. భావితరాల వారికి మన దేశ సంస్కృతి సంప్రదాయాలు గుర్తుండేలా అనేక దేవాలయాలను నిర్మించిన గొప్ప హిందూత్వవాది శ్రీ కృష్ణదేవరాయలు అని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, భాజపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, చరణ్ రంగారెడ్డి, ప్రసాద్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయలకు జనసేన నాయకుల నివాళి



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 27: దక్షిణ భారత సాహితీ సమరాంగణ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకుని పులివెందులకు చెందిన జనసేన నాయకులు ఆలూరు జగదీష్ బాబు నేతృత్వంలో స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆలూరు జగదీష్ బాబు మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తి పతాకాన్ని ఎగరవేసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలయని కొనియాడారు. ఆయన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు భాషకు, తెలుగు కవులకు విశేష పేరును తీసుకువచ్చేందుకు ఆయన చేసిన సేవలు మరువలేని అన్నారు. రైతుల కోసం ఎన్నో చెరువులు తవ్వించి ఆదుకున్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలోకిషోర్, ప్రణయ్, నరేంద్ర, వినయ్ ఈశ్వర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# యువగలం పాదయాత్ర వార్షికోత్సవ వేడుకలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 27: యువగలం పాదయాత్ర మొదలుపెట్టి 2 సంవత్సర కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సోమవారం పులివెందులలోని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ఆయన సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజున రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడింది. ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా...జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించారు.యువగళం పాదయాత్రకు 2 సంవత్సరాలు అయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు

# చిలమత్తూర్ శివాలయంలో మండల పూజలు



చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 27: మండల పరిదిలో మోరంపల్లి గ్రామంలో సోమవారం చిలమత్తూర్ హర్ష స్వామి ఆధ్వర్యంలో ఘనంగా శివాలయంలో మండల పూజ కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో అక్కడికి చేరుకొని శివాలయంలో అర్చన,అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులకు అన్నదాన ,ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీలమత్తూర్ హర్ష స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పద్మభూషణ్ బాలయ్యకు, మాదిగ మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్,యశోద రాయుడు చేతుల మీదుగా

### బాలయ్య బాబు పద్మభూషణ్ అవార్డు మరియు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకుంటున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన మాదిగ ముద్దుబిడ్డలు



చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 27: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రం సత్యమ్మ దేవాలయము నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్,ఎస్సీ సెల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద రాయుడు వారి ఆధ్వర్యంలో బాలయ్య అన్‌స్టాపబుల్! పద్మ భూషణ్ అవార్డ్ మరియు మాదిగల గుండె పద్మశ్రీ అవార్డు అందుకోనున్న మందకృష్ణ మాదిగ పేరు మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారి చిత్రపటానికి పాలయ అభిషేకం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్,ఎస్సీ సెల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద రాయుడులి అనంతరం ఈ సందర్భంగా పత్రికా ముఖంగా వారు మాట్లాడుతూ....బాలయ్య అన్‌స్టాపబుల్! పద్మ భూషణ్ అవార్డ్ అందుకున్న మన అందరి బాలకృష్ణ గారికి అభినందనలు. చరిత్ర సృష్టించాలన్నా,చరిత్ర తిరగరాయాలన్నా అది బాలయ్యకే సాధ్యమని,50 ఇయర్స్ ఇన్ ఇండస్ట్రీ సినిమా,సేవా కార్యక్రమాలు,టెలివిజన్ షోస్,పాలిటిక్స్ ఎందులోనైనా నంబర్ 1 మన బాలయ్య. హీరోలకి ఫ్యాన్స్ ఉంటారు కానీ మన బాలయ్య కు డై హార్డ్ ఫ్యాన్స్ ఉంటారు.1974లో



తాతమ్మ కలతో మొదలైన సినీ ప్రయాణం" డాకు మహారాజ్ "వరకూ కొనసాగుతూనే ఉందని,అందరికీ ఏజ్ పెరుగుతుంది కానీ బాలయ్యకు క్రేజ్ పెరిగిందని తెలియజేశారు. అనంతరం...ఉద్యమ శిఖరం మందకృష్ణకు పద్మశ్రీ రావడం యావత్ మాదిగ జాతికి గర్వకారణం మహనీయుడు డా "అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఉమ్మడి రాష్ట్రాల్లో మాదికులకు ప్రశ్నించేతత్వం నేర్పి,మాదిగలకు గుర్తింపు తీసుకొచ్చి,అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ ద్వారా దళిత జాతిలోని ఉపకులాలకు సమాన న్యాయం చేసి,ఈ సమాజంలో మాదిగలను సముచిత స్థానములో నిలిపిన గౌరవనీయులు శ్రీ మందకృష్ణ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల బహుజన చైతన్య వేదిక కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యం తగదు బీజేపీ



చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 27: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు స్థానిక ఎండీఓ రమణమూర్తికి వినతీ పత్రం అందజేశారు.గణతంత్ర దినోత్సవం రోజు ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ తప్పక చేయాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంటుందని అన్నారు.అయితే కార్యదర్శి అందర్ని మండల కేంద్రంలో పాల్గొనమనడం దేనికి సంకేతం అన్నారు.విడిగా అన్ని గ్రామ సచివాలయలు(ప్రభుత్వ కార్యాలయాల) వద్ద జాతీయ జెండాను ఎగరవేయాలని ఇది సున్నితమైన అంశం అని అన్నారు. ఏదిఏమైన సంబందిత అదికారుల తీరును జరిగిన నిర్లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీగా ఖండీస్తున్నామని అన్నారు. సంబందిత అదికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపి మండల అధ్యక్షుడు హరి ,ప్రసాద్,లేపాక్షి బీజేపీ మండల అధ్యక్షులు ఎం నరసింహా మూర్తి.స్వాతి,రాజు, స్టేట్ ఎగ్జిగిటివ్ బి.హసీనా,నాగమణి పాల్గొన్నారు.

# మాదిగ మందకృష్ణ పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా వికలాంగుల జిల్లా కార్యదర్శి కృతజ్ఞతలు తెలుపుపారు





చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 27: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూర్ మండల వీరాపురం గ్రామ వాసి వికలాంగుల మండల ప్రధాన కార్యాదర్శి నరసింహామూర్తి మాదిగ మందకృష్ణకు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజా పోరాట యోధుడు దళిత జాతి ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వికలాంగుల పాలిట సింహ స్వప్నం ఆపద్భాంధవుడు ఆరోగ్యశ్రీ సృష్టికర్త మన్యం శ్రీ మందాకృష్ణకు మాదిగా పద్మశ్రీ అవార్డు రావడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు..

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## -పశు వైద్యాధికారి శ్వేత



కూడేరు (కదిలించే వార్త) జనవరి 27: పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల పశు పెంపకం దారులు , రైతులు అప్రమత్తంగా ఉండాలని చోళసముద్రం పశువైద్యాధికారి శ్వేత సూచించారు. కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లిలో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు .శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యాధికారి శ్వేత పశువులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి మందులు అందజేశారు. పశువులు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పశు పెంపకం దారులకు ఆమె వివరించారు. కార్యక్రమంలో ఏహెచ్ఏలు సుబ్బరాయుడు , రాఘవ ,ఎర్రిస్వామి ,సర్దార్ భాష ,టిడిపి నేతలు పాల్గొన్నారు.

## గ్రామ వార్డు సచివాలయాలకు కీలక ఆదేశాలు..



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 27: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనాభా ఆధారంగా సచివాలయాలకు ఉద్యోగులను కేటాయిస్తూ, సచివాలయాలను 3 కేటగిరీలుగా విభజించింది. ఇకపై ఎ. కేటగిరీ సచివాలయాల్లో ఆరుగురు, బి.కేటగిరీలో 7, సి- కేటగిరీ సచివాలయాల్లో 8 మంది సిబ్బంది ఉండనున్నారు. కాగా పలు సచివాలయాల్లో ఎక్కువమంది, మరికొన్నిచోట్ల తక్కువ మంది ఉద్యోగులు ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల సంబరాలు



కూడేరు (కదిలించే వార్త) జనవరి 27: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల సోమవారం కూడేరులో ఎమ్మార్పీఎస్ , విహెచ్పిఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగలు గర్వించదగ్గ విషయమని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలకు తగిన గుర్తింపు లభించింది అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాల ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి వెంకటేష్ కార్యదర్శి కృష్ణమూర్తి. విహెచ్పిఎస్ మహిళ నాయకురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యంగా సమస్యలపై పోరాటం చేయాలి

### ఎలక్ట్రీషన్ గౌరవ అధ్యక్షుడు హకీం



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 27: ఎలక్ట్రీషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించుకొనేందుకు కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని ఎలక్ట్రీషన్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షుడు హకీం, మండల శాఖ అధ్యక్షుడు ముని కుమార్ లు పిలుపునిచ్చారు. జాతీయ ఎలక్ట్రీషన్ దినోత్సవం సందర్భంగా సోమవారం వేంపల్లె ఎలక్ట్రీషన్ అసోషియేషన్ అధ్వర్యంలో ఎలక్ట్రీషన్ కార్మికులు అందరూ స్థానిక గ్రామంలోని పురవీధుల గుండా పెద్ద ఎత్తున ఎలక్ట్రీషన్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అలాగే మైయిన్ బజార్ లోని ఎలక్ట్రీషన్ అసోషియేషన్ కార్యాలయం వద్ద సీనియర్ ఎలక్ట్రీషన్ నాయకుడు జిలాన్, గౌరవ అధ్యక్షుడు హకీంలు కార్మికుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. పనులు చేసే సమయంలో జాగ్రత్తలు అనేది తీసుకోవాలని కోరారు. సమస్యలను ఉంటే అసోసియేషన్ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అవార్డు ను తీసుకుంటున్న జైన్ పాఠశాల విద్యార్థిని కీర్తన





కదిరి పట్టణం.(కదిలించే వార్త) జనవరి 27: స్థానిక బేరిపల్లి లోని జైన్ సీబీఎస్ఈ పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని అక్టోబర్ నెలలో సీబీఎస్ ఆన్లైన్లో నిర్వహించిన "వీర గాధ 4.0 " జాతీయస్థాయి పెయింటింగ్ పోటీలలో పాల్గొని పెయింటింగ్ ను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగింది ఈ పోటీలలో జైన్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కీర్తన కు "ఉత్తమ "అవార్డు ను కైవసం చేసుకుంది ఈ అవార్డు ను రిపబ్లిక్ డే రోజు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా మెడల్, ప్రశంస పత్రాన్ని కీర్తనకు అందించడం జరిగింది విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయగుప్త ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు

### జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లి. (కదిలించే వార్త) జనవరి 27:దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు అని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం వేంపల్లి పట్టణంలోని ఆయన కార్యాల యంలో శ్రీకృష్ణ దేవరాయల 554 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పిం చారు ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ దక్షిణ భారత దేశాన్ని ఏక చక్రాధి పత్యంగా పాలించారని అన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని కీర్తించిన మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు అని కొనియా డారు.అముక్త మాల్యది గ్రంథాన్ని రచించాడని చెప్పారు.బావి తరాల వారికి మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు గుర్తుండేలా అనేక దేవాలయాలను నిర్మించారని అన్నారు.ఈ కార్యక్రమం లో వేంపల్లి మండల జనసేన పార్టీ నాయకుడు నాగ మల్లికార్జున ,కార్యకర్తలు మహబూబ్ బాషా, మహేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియాతో వ్యాపిస్తుంది



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 27: కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా, లేప్రే బ్యాక్టీరియాతో వ్యాప్తి చెందుతుందని కాబట్టి వాటి నిర్మూలనకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తాళ్ళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుమ్మడం, దగ్గడం వలన వచ్చే బ్యాక్టీరియాతో కుష్టు వ్యాధి వ్యాపిస్తుంది అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించేందుకు 3 నుండి 5 సంవత్సరాలు పట్టుతుందని చెప్పారు. శరీరంపై స్వర్ష లేని మచ్చలు, చర్మం రంగు మారిన మచ్చలు, కాళ్ళు, చేతుల కండరాలు నరాల బలహీనత, నొప్పి అనిపించని పుండ్లు, చేతులు, పాదాలలో పుండ్లు రావడం, కళ్ళు పూర్తిగా మూసుకోక పోవడం, చెవి తమ్మెలు మందంగా మారిపోవడం, చర్మంపై, చెవి తమ్మెలుపై బుడిపేలు రావడం అనేది కుష్టు వ్యాధి లక్షణాలు అన్నారు. ఈ లక్షణాలు ఉన్న వారు వెంటనే పరీక్ష చేయించు కోవాలని కోరారు. అలాగే వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి గ్రామంలో కుష్టు వ్యాధిని గుర్తించేందుకు ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వేలు చేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 2వ తేది వరకు సర్వే చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనువాసులు రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులు పరిశీలన

### పులివెందుల నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటన

### జిల్లాస్థాయి అధికారులు సైతం కలెక్టర్ పర్యటన

పులివెందుల (కదిలించే వార్త) జనవరి 27: ఈనెల 29 వతేదిన జిల్లా కలెక్టర్ పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తుంటున్నారు. ప్రధానంగా నిలిచిపోయిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించటానికి అలాగే ఇటీవలే పూర్తిచేసిన సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూ క్యాంపస్ ను లాంఛనంగా ప్రారంభించడానికి, వస్తున్నారు. ఉదయం నుండీ క్రింద పేర్కొన్న పనులను పరిశీలించి సాయంత్రం 4 గంటలకు సింహాద్రిపురం జడ్పీహెచ్

**స్కూల్ చేరుకొంటారు.**

పులివెందుల నియోజకవర్గంలో సుమారు 70 శాతం పూర్తి అయ్యి నిలిచిపోయిన అత్యంత ప్రాధాన్యత కల్గిన పనుల వివరాలు

1 పులివెందుల పట్టణంలో భూగర్భ డ్రైనేజి పనులను 65 కోట్లతో చేపట్టి 44 కోట్లు ఖర్చుచేశారు ఇంకో 21 కోట్లు నిధులు విడుదలచేస్తేగాని అది ఉపయోగంలోకి రాదు కావున వెంటనే బ్యాలన్స్ వర్క్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. 2 పులివెందుల పట్టణంలో భూగర్భ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసేటప్పుడు ఉన్న సిమెంట్ రోడ్స్ ను పగలకొట్టారు ప్రస్తుతం వాటిని నిర్మించడానికి సుమారు 20 కోట్లు మంజూరు చేయవలసి ఉంటుంది. 3 పులివెందుల పట్టణంలోని పాత బస్టాండునుండి రాణితోపు పార్క్ రోడ్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి వీటినీ పూర్తిచేయడానికి 2 కోట్లు నిధులు కావలి 4 పులివెందుల పట్టణంలోని శ్రీరామ హల్ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉంది ఈ రహదారి నిర్మాణం పూర్తిచేయడానికి 2 కోట్లు నిధులు అవసరం 5 వేంపల్లి గ్రామంలోని అడ్డ రోడ్ నుండీ గండి రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి 2 కోట్లు కావలసి ఉంటుంది 6 పులివెందుల మినీ సెక్రటేరియట్ లో ఆడిటోరియం అసంపూర్తిగా ఉంది దీన్ని పూర్తిచేసి వినియోగంలోకి తేవడానికి 2 కోట్లు కావలసి ఉంటుంది పులివెందుల నియోజకవర్గంలో ఎన్నో పనులు మధ్యలో నిలబడిపోయాయి అయితే ఇవి ప్రజలకు అత్యంత అవసరమైనవి కావున మంజూరు అయ్యేలా చూడడం కొరకు కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నారు కావున వీటికి సంబందించిన అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధముగా ఉండగలరు అలాగే కలెక్టర్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న బుడ్డ శనగ పైరును, తెగుళ్లతో నిలువునా ఎండిపోతున్న చీని చెట్లను సైతం పరిశీలిస్తారు కావున వ్యవసాయ మరియు ఉద్యాన పంటల జిల్లాస్థాయి అధికారులు సైతం కలెక్టర్ పర్యటనలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

## కూటమి పాలనలో దాడులు,కబ్జాలు నిత్యకృత్యం.

-కూటమి నేతల అరాచకాలపై పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోరా.

-మేయర్ మహమ్మద్ వసీం,వైసీపీ నేతలు.



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 27: నగరంలో కూటమి 8 నెలల పాలనలో దాడులు,కబ్జాలు నిత్యకృత్యమయ్యాయని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం నగర మేయర్ మహమ్మద్ వసీం నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్,నగర విభాగం అధ్యక్షులు మన్సూర్ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రాష్టంలో 8 నెలల కూటమి పాలనలో గతంలో ఎన్నడూ లేని రీతిలో దాడులు,కక్షలు,కక్ష సాధింపు చర్యలు ఎక్కువ అయ్యాయన్నారు.5 ఏళ్ల వైసీపీ పాలనలో నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో నగరంలో శాంతియుత పాలన ప్రశాంతత నెలకొని ఉండేదన్నారు.జిల్లా కేంద్రం కావడంతో ప్రశాంతంగా ఉండటంతో అనేక ప్రాంతాల నుండి అనేక వర్గాల ప్రజలు ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారన్నారు.8నెలల కూటమి పాలనలో నగరానికి ఉన్న మంచి పేరు పోగొడుతున్నారని విమర్శించారు.నగర ప్రజలు మంచి చేస్తారని టీడీపీని గెలిపించారని,హామీలు అమలు చేయకుండా సెటిల్ మెంట్లు,కబ్జాలు, దౌ ర్జాన్యాలు పెరిగాయని,నగరంలో ఎక్కడా చూసినా కూటమి నేతలునగరాన్ని భ్రష్టు పట్టించారనే చర్చ జరుగుతోందన్నారు.ఇన్ని దౌర్జన్యాలు, కబ్జాలు,సెటిల్ మెంట్లు జరుగుతున్నా పోలీసులు ఏమి చేస్తున్నారని,ఉన్నతాధికారులు ఉన్నా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. నగరంలో నాసిర్ అనే వ్యక్తిపై టీడీపీ నాయకులు రాయల్ మధు దాడి చేసి దూషణలకు పాల్పడటం,కానిస్టేబుల్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పై దాడి చేయడం,పోలీస్ స్టేషన్ లో న్యాయవాది మృతి చెందడం,యువకుడిపై ట్రాఫిక్ పోలీస్ చితకబాడటం,ఎమ్మెల్యే అనుచరులు దౌర్జన్యాలు,చికెన్ సెంటర్ నిర్వహకులతో వసూళ్లు,చౌక ధాన్యపు బియ్యం కొనుగోలు దారులను కమిషన్ లు అడగటం,బెల్టుషాపులు ఏర్పాటు చేయడం, ఎక్జిభిషన్ నిర్వాహకులను డబ్బులు డిమాండ్ చేయడం కాంట్రాక్టర్లు పనులు చేస్తే కమిషన్లు అడగటం ,ఇళ్ళు కట్టే వారితో వసూళ్ల నిత్యం ఏదో ఒక వీడియో సోషల్ మీడియా లో వైరల్, పత్రిక శీర్షికలలో కథనాలు వస్తున్నా ఉన్నతాధికారులు ఉదాసీనంగా ఉండటం సమంజసం కాదన్నారు .ప్రతిపక్ష పార్టీ నేతలుగా ప్రజల పక్షాన తాము వీటిపై ప్రశ్నిస్తామని, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బాధ్యతగా వ్యవహరించి ఆగడాలు చేస్తున్న వారి అనుచరులను కట్టడి చేయాలని ఆయన సూచించారు. నగరాధ్యకులు చింతా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమకు మేలు చేస్తారని కూటమిని గెలిపించారని మేలు చేయక పోగా ప్రతి రోజు ఒక దాడి,ఒక దౌర్జన్యం, ఒక భూ కబ్జా లకు పాల్పడుతున్నారని విమర్శించారు. నగరంలో ఉండాలంటే ఎమ్మెల్యే మనిషి అయినా అయ్యి ఉండాలి, టీడీపీ కార్యకర్తలు అయినా అయ్యి ఉండాలి,లేదా అణిగిమణిగి అయిన ఉండాలి అన్న రీతిలో టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారని,అధికారం శాశ్వతం కాదు అన్నది వారు గుర్తించాలన్నారు.పేదలపై ప్రతాపం చూపడం,వీటిని ప్రచురించే మీడియాపై కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారని, అధికారుల మౌనం ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.నగరంలో పదుల సంఖ్యలో జరుగుతున్న సంఘటనలు ఎమ్మెల్యే కు తెలిసే జరుగుతున్నాయని,పోలీసులపై ఒత్తిడి తేవడం వల్లే వారి అనుచరులు సైర విహారం చేస్తున్నారని ఆరోపించారు.గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అనంత వెంకటరామిరెడ్డి తోపాటు ఇతరులు అభిరుద్ధి లో పోటీ పడ్డారని ఏనాడు దౌర్జన్యాలను ప్రోత్సహించలేదన్నారు ప్రజాస్వామ్య యుతంగా అధికారులు పని చేయాలని,మేము అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్ మాట్లాడుతూ రాష్టంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందా రెడ్ బుక్ రాజ్యాంగ నడుస్తోందా అర్థం కావడం లేదన్నారు.అనంతపురం నగరంలో రాప్తాడు,కదిరి ప్రాంతాల నాయకులు వచ్చి దాడులు కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగర అభిరుద్ధి పైనే దృష్టి సారించారని నేడు ఎమ్మెల్యే స్వలాభం కోసం పని చేస్తున్నారని పర్సెంటేజ్ ఇవ్వలేక పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని ఆరోపించారు. నగరంలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లో లేవని ఉన్నతాధికారులు ఉన్నా చర్యలు లేవన్నారు.కూటమి ప్రభుత్వం అభిరుద్ధి చేయండని తమ పాలకవర్గం కూడా అండగా ఉంటామన్నారు. మైనార్టీ విభాగం నగర అధ్యక్షులు మన్సూర్ మాట్లాడుతూ నగరానికి చెందిన నాసిర్ ఎస్సి లకు ఇవ్వాల్సిన పోస్ట్ ఇతరులకు ఇస్తే పిర్యాదు చేశారని,అలాంటిదేమి లేదని కలెక్టర్ ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ఫోటో తీస్తే టీడీపీ నేత రాయల్ మధు దాడి చేశారన్నారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మైనార్టీల పక్షాన నిలబడాలని దాడి చేసిన రాయల్ మధు పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,రహంతుల్లా,షరీఫ్,కుళ్లాయి స్వామి,కాకర్ల శీనా,ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## కడప - రేణిగుంట రోడ్డును త్వరగా పూర్తి చేయాలి

### పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 27: జాతీయ రహదార్లులైన కడప - రేణిగుంట, వేంపల్లె - రాయచోటి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె - రాయచోటి రోడ్డు నేషనల్ హైవే 440లో భాగం అన్నారు. అన్నమయ జిల్లాలోని రాయచోటి నుంచి కడప జిల్లాలో వేంపల్లె వరకు 54 కిలోమీటర్ల పొడవు అన్నారు. రోడ్డు విస్తరణ - వెడల్పు క్రింద రూ 440 కోట్లతో మంజూరు అయిందని చెప్పారు. హైదరాబాద్ కు చెందిన ఎస్ ఆర్ కే కన్స్ట్రక్షన్స్ సంస్థ టెండర్ దక్కించుకోవడం జరిగిందని చెప్పారు. 2022 మే 2 న ఒప్పందం కుదరడం జరిగిందని అయితే ఒప్పందం ప్రకారం 2024 మే 1కి పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. ముందు వున్న రోడ్డును త్రవ్వి అక్కడక్కడ పనులు చేశారని చెప్పారు. 22 శాతం పని కాగా 78 శాతం పని అలానే అసంపూర్తిగా నిలిచి పోయిందని అన్నారు. వైసీపీ నాయకుల కమీషన్లు కక్కుర్తితో పనులు ఆగిపోవడంతో పాటు కాంట్రాక్టర్ కూడ చనిపోవడంతో పనులు పూర్తిగా నిలిచిపోయినట్లు చెప్పారు. 3 ఏళ్ల నుంచి ఈ రోడ్డు మీద ప్రయాణికులు, డ్రైవర్లు, వాహన దారులు నరకం చూస్తున్నారని చెప్పారు. గంట ప్రయాణానికి 2 గంటలు సమయం పడుతున్నదని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు చేపట్టి ఈ రోడ్డును పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. కడప - రేణిగుంట రోడ్డు నేషనల్ హైవే 716 లో అంతర్భాగం అన్నారు. పొడవు 122 కిలోమీటర్లు ఉండగా కేంద్ర ప్రభుత్వం 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కింద రూ 2254 కోట్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. టెండర్లు కూడా పూర్తి కావడంతో విజయవాడకు చెందిన లక్ష్మీ ఇన్ఫ్రా సంస్థ 2023 అక్టోబర్ లో టెండర్ దక్కించుకుందని చెప్పారు. 15 నెలలైనా ఇంకా పనులు ప్రారంభం కాలేదన్నారు. రోడ్డు చాలా రద్దీగా ఉండడంతో పాటు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు చెప్పారు. త్వరగా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, అనంతపురం జిల్లా జనరల్ బాడీ మీటింగ్.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 27: జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం జిల్లా జనరల్ బాడీ మీటింగ్ స్థానిక గ్గెస్ట్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగేంద్ర యాదవ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జోగిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జీవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన యొక్క(జాప్ )మన పేరు చెప్పుకుంటూ పున్నమిరాజు బ్యాచ్ చేసేటటువంటి పనుల పైన ప్రత్యేకంగా ఉంచాలని ఎప్పటికప్పుడు వాళ్ళ మన యొక్క సభ్యులు సభ్యత్వాన్ని పెంచుకుంటూ పోవాలని నియోజకవర్గాల కమిటీలను అతి త్వరగా వేయాలని రాష్ట్ర కమిటీ రాష్ట్ర కమిటీ ఆదేశాలను ప్రతి ఒక్కరు కూడా నేర్చుకోవాలని పున్నం రాజ్ బ్యాచ్ వారి యొక్క కమిటీలను కూడా శాశ్వత పరిష్కారం చూపే మార్గంలో ఉప్పల లక్ష్మణ్ సార్ ఉన్నారని ఇప్పటికే పలు విషయాలలో మనం ముంద ఉన్నామని జిల్లా అధ్యక్షులు ప్రతి సభ్యులకి తెలియజేశారు భవిష్యత్తు రాష్ట్ర కమిటీ ఎన్నికలు పిలుపునిచ్చిన ప్రతి సభ్యుడు ఒక్కొక్కరు పదిమంది చేసి చొప్పున జిల్లా 500 మంది పై సభ్యులు ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు ఎందుకు అనుగుణంగా ప్రతి సభ్యుడు కూడా చాకచక్యంగా హుషారుగా ప్రతి సభ్యులు కూడా వెలగాలని నాగేంద్ర యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రెడ్డి ఉపాధ్యక్షుడు జీవన్ కుమారు ముందుకు అనుగుణంగా కమిటీని నడిపిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో జిల్లా నలుమూలనొప్పి వచ్చినటువంటి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు యాడికి మండల అధ్యక్షుడు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కలెక్టరేట్ వద్ద నిరసన

### గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి



కదిరి (కదిలించే వార్త) జనవరి 27: వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు వాల్మీకి సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో భాగంగా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ గేట్ ఎదుట వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పలు నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచే వాల్మీకులు వేట వృత్తితో జీవనం సాగించేవారని పేర్కొన్నారు. ఆ కాలంలోనే వాల్మీకి బోయ కులస్తులకు ఎటువంటి ఆర్థికవనరులు లేవని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చి ఉపాధి కలిగించడం జరిగిందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా వాల్మీకులు ఎస్టీ జాబితాలోనే కొనసాగారని గుర్తుచేశారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఒక ప్రభుత్వం చేసిన కుట్రలో భాగంగా వాల్మీకులను ఎస్టీ నుంచి బీసీ జాబితాలోకి మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి సంఘాలు ఉద్యమాలు చేయడంతో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ఓఆర్.జిఐ అభ్యంతరాలను తిప్పికొట్టి, దశాబ్దాల తరబడి సరైన హోదాను నిరాకరిస్తున్న వాల్మీకి సమాజానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంజనాదేవి, సురేష్ బాబు, కృష్ణ, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగేశ్వరి, నల్లమాడ అధ్యక్షురాలు సుజాత, పుట్టపర్తి నాయకులు శ్రీరాములు,శంకర, ఓడిసి అధ్యక్షుడు ఆదినారాయణ, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ గడువు పొడిగించకుండా వెంటనే కొత్త అక్రిడిటేషన్ లు ఇవ్వాలి:

–జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,నాయకుల డిమాండ్

వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించాలి.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 27: అక్రిడిటేషన్ గడువు పొడిగించకుండా వెంటనే కొత్త అక్రిడిటేషన్ లు ఇవ్వాలి: జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకుల డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నాయకులు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(జాప్ ) ఆధ్వర్యంలో ఇప్పటివరకు జర్నలిస్ట్ సంక్షేమం కొరకు దశాబ్దాల కాలం నుండి పలు పోరాటాలు ఉద్యమాన్ని నిర్వహిస్తూ ముందుకెళ్తున్నామన్నారు. అయితే ఇప్పటివరకు పలు విషయాల పట్ల సంపూర్ణమైనటువంటి పరిష్కారం లేదని అందుకే మా డిమాండ్లను మరొక్కసారి మీకు వినిపిస్తున్నామన్నారు.

1.అర్హత కలిగిన జర్నలిస్టులకు అందరికీ అక్రిడేషన్ వెంటనే మంజూరు చేయాలి. 2. ఫిబ్రవరి వరకు పొడిగించిన అక్రిడేషన్లను, తిరిగి గడువు పొడిగించకుండా కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి. 3. వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ప్రభుత్వమే డబుల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించి ఇవ్వాలి. 4. టోల్ గేట్లలో జర్నలిస్టులకు వెసలు బాటు కల్పించాలి. 5. అక్రిడిటేషన్ కమిటీలో జాప్ యూనియన్ వారికి అవకాశం కల్పించాలి. పై డిమాండ్లను పరిశీలించి మా సమస్యలు వెంటనే పరిష్కారించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ డిమాండ్లను పరిశీలిస్తామన్నారు. వెంటనే న్యాయపరమైన కమిటీని ఏర్పాటుచేసేలా ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. మీ డిమాండ్లను అన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జోగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జీవన్, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణ, రహంతుల్లా, ధనుంజయ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్టోర్ హమాలీస్, పీస్ట్, నాన్రెగ్యులర్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించండి



అనంతపురం(కదిలించే వార్త) జనవరి 27: విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్టోర్ హమాలీస్, పీస్ట్, నాన్రెగ్యులర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు. సోమవారం డి ఈ టెక్నికల్ ప్రసాద్ గారికి సీఐటీయూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగేంద్ర కుమార్, మధు, మహబూబ్ బాషా కలిసి వినతి పత్రం అందజేశారు విద్యుత్ నాన్రెగ్యులర్ ఉద్యోగ కార్మికులకు ప్రస్తుత ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని, వారికి తగిన పిఆర్సి అందిస్తామని గత ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చారు. ఇప్పటికే ముఖ్యమంత్రిగారికి, విద్యుత్శాఖ మంత్రిగారికి, ట్రాన్స్కో, జెన్కో, సిఎండీలకు మరియు ఇపిడిసిఎల్, సిపిడిసిఎల్, ఎస్పిడిసిఎల్, సిఎండీలకు అనేక సార్లు సమస్యలు విన్నవించడం జరిగింది. అధికారుల పరిధిలో ఉన్న తక్షణ సమస్యలు కూడా ఇప్పటి వరకు పరిష్కారం చెయ్యకుండా ఆలస్యం చేస్తున్నారు. మరోవైపు అనేక రంగాలలో మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్స్, స్టోర్ హామాలీలకు ఉపాధి ప్రమాదంలో పడే విధానాలు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 6 వ తేదీన జరిగే మంత్రిమండలి సమావేశంలో చర్చించి ఈ క్రింది సమస్యలు పరిష్కరించవల్సిందిగా కోరడమైనది

**డిమాండ్స్ :**

1. విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 2022 పిఆర్సి పెండింగ్లో ఉన్న ఎరియర్స్ వెంటనే చెల్లించాలి. రెగ్యులర్ గా ఇవ్వాల్సిన పెయిడ్ హాలిడేస్, పిఎఫ్ బకాయిలు ఇవ్వాలి. ప్రతి కార్మికునికి పే స్లిప్పు ఇవ్వాలి. 2. 2018 లో తీసుకున్న షిఫ్ట్ ఆపరేటర్లకు, వాచ్మెన్గా ఉన్నవారిని షిఫ్ట్ ఆపరేటర్గా ప్రమోట్ అయిన వారికి పాత వారితో సమానంగా వేతనం ఇవ్వాలి. బకాయి చెల్లించాలి. ప్రతి సబ్జెస్టేషన్లో నైట్ వాచ్మెన్లను నియమించాలి. 3. ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఐటిఐ విద్యార్హత ఉన్న అందరికీ స్కిల్ వేతనాలు ఇవ్వాలి. అలాగే పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలి. 4. ప్రతి కార్మికునికి అన్లిమిటెడ్ హెల్త్ కార్డు ఇవ్వాలి. 5. స్టోర్ హామీలీసికి పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలి. ఓపెన్ టెండర్ల విధానం రద్దుచేసి పనిచేస్తున్న కార్మికులకే ఉపాధి కల్పించాలి. 6. పీస్ రేటు కార్మికులైన బిల్ కలెక్టర్స్, మీటరీడర్స్, ఎసిపిఎం కార్మికులను, జెన్కోలో పనిచేస్తున్న పీస్ రేటు కార్మికులకు కనీసవేతనాలు అమలుచెయ్యాలి. 7. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అర్హతలనుబట్టి, సీనియార్టీ ప్రాతిపదిక ఖాళీ అవుతున్న పర్మినెంట్ పోస్టులను భర్తీచెయ్యాలి. 8. తెలంగాణా తరహాలో కాంట్రాక్టర్ వ్యవస్థ లేకుండా కార్పొరేషన్ లో ఉద్యోగులను విలీనం చేసుకోవాలి. డైరెక్టా పేమెంట్ ఇవ్వాలి. ఈ కార్యక్రమం లో ఎస్ నాగేంద్ర కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 2 నెలల్లో యూనిట్లు వంద శాతం గ్రౌండింగ్ చేయండి.

## –రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.



అమరావతి, (కదిలించే వార్త) జనవరి 27: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను సకాలంలో అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే 2 నెలల కాలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసే యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల రిటైరయిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ స్థానంలో సత్యనారాయణను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు పథకాల అమలు తీరు తెన్నులపై చర్చించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతో విలువైనదని, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా వివిధ స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రుణాలు త్వరితగతిన మంజూరు చేయించి, యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వ్యాపారవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్య సాధనలో భాగంగా కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని, స్వయం ఉపాధి కింద యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత సూచించారు.

# జాతీయ రోడ్డు భద్రతా నెల 2025 సందర్భంగా అనంతపురంలో వాకథాన్.

## –కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 27: జాతీయ రోడ్డు భద్రతా నెల–2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్న సందర్భంగా సోమవారం వాకథాన్ కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాకథాన్ నగరంలోని కేఎస్ఆర్ కాలేజ్ నుంచి ప్రారంభమై టవర్ క్లాక్ వరకు కొనసాగింది. టవర్ క్లాక్ వద్ద చేరుకున్న తర్వాత, వాకథాన్ లో పాల్గొన్నవారు మానవ హారం ఏర్పాటు చేసి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మరియు జేఎన్టీయూ ప్రిన్సిపాల్ సమక్షంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. – ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు మరియు టూ–వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధారణ ఎంతో ముఖ్యమన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ రోడ్డు భద్రతా అవసరంపై ప్రాముఖ్యతను చెబుతూ ప్రసంగించారు. జాతీయ రోడ్డు భద్రతా నెల–2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్నామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. డిటిసి వీర్రాజు మాట్లాడుతూ ఈ వాకథాన్ రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడం మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేసిందన్నారు. కేఎస్ఆర్ కాలేజ్ ఎన్సీసీ కేడెట్లు, జేఎన్టీయూ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కేడెట్లు, పోలీస్ శాఖ అధికారులు, డ్రైవింగ్ స్కూల్ విద్యార్థులు మరియు శిక్షకులు, ఆర్డీటీ మరియు కార్డ్ అనే స్వచ్ఛంద సంస్థలు, ఆటోమొబైల్ డీలర్లు, రవాణా శాఖ అధికారులు వాకథాన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు బి. సురేష్ నాయుడు, ఎస్. రమేష్ మరియు ఈ క్రింది మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు (ఎంవీఐలు) డి. శ్రీనివాసులు, వై.సునీత, డి.మనోహర్ రెడ్డి, జె.శ్రీనివాసులు, సి.రఘునాథ్,సి.లహరి, తదితరులు పాల్గొన్నారు.

# అనంతను కలిసిన ఎస్సి విభాగం అధ్యక్షులు.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 27: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం నగర అధ్యక్షులుగా పసులూరి ఓబులేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నాయకులతో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతను కలిసిన వాలంటీర్ల విభాగం అధ్యక్షులు.



అనంతపురం(కదిలించే వార్త) జనవరి 27: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటీర్ విభాగం నగర అధ్యక్షులుగా కోన రాజారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నాయకులతో కోన రాజారెడ్డి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతను కలిసిన బూత్ కమిటీ విభాగం అధ్యక్షులు.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 27: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ విభాగం నగర అధ్యక్షులుగా బోగాతి రవీంద్రారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులతో రవీంద్రారెడ్డి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టుదల ఉంటే సాధ్యంకానిది ఏదీ ఉండదు.

## -జిల్లా ఎస్పీ, పి.జగదీష్.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 27: కానిస్టేబుల్ ఈవెంట్స్ లో అర్హత సాధించి మెయిన్స్ కు ఎంపికయిన ఎస్కేయు విద్యార్థులు 150 మందికి, జిల్లా హొంగార్డులు 20 మందికి స్టడీ మెటీరియల్ అందజేత ఉద్యోగ సాధనలో పట్టుదల ఉంటే సాధ్యంకానిది ఏదీ ఉండదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. కానిస్టేబుల్ ఈవెంట్స్ లో అర్హత సాధించి మెయిన్స్ కు ఎంపికయిన ఎస్కేయు విద్యార్థులు 150 మందికి, జిల్లా హొంగార్డులు 20 మందికి దాతల సహకారంతో జిల్లా ఎస్పీ సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో మెయిన్స్ కు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ,స్పూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. లక్ష్యం ఏర్పరుచుకుని నిరంతరం ఆదిశగా సాధన చేయడం వల్ల విజయం చేకూరుతుందన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగ





మెయిన్స్ పరీక్షలకు బాగా ప్రిపేర్ కావాలన్నారు. తల్లిదండ్రులు ఏమైనా అనుకుంటారనో ఉద్యోగ ప్రయత్నాలలో పాల్గొనడం కాకుండా ఇష్టంగా లోపం లేకుండా ప్రయత్నించాలన్నారు. లక్ష్యాన్ని చేరువయ్యేంత వరకు అలుపెరుగని శ్రమ ఉండాలన్నారు. ఆతర్వాత సమాజం మీకు తోడుగా ఉంటుందన్నారు. అనంతరం ఎస్కేయు విద్యార్థులకు, హొంగార్డులకు ఎస్పీ గారి చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, అనంతలక్ష్మి విద్యాసంస్థల వ్యవస్థాపకులు అనంతరాముడు, చల్లా శ్రీనివాసులు, సి.ఐ లు రాజేంద్రనాథ్ యాదవ్, క్రాంతికుమార్, ఆర్ ఐ రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఎస్పై విజయ్ కుమార్, ఆర్ ఎస్ ఐ జాఫర్, ఎస్కేయు విద్యార్థులు మరియు హొంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.



# లాగిన్ లో చూడకుండా ఉన్న వినతులు వెంటనే చూడాలి.

## -రీ ఓపెన్ అయిన వినతులను తగు విచారణ చేసి పంపాలి .

## -జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్.



పుట్టపర్తి, (కదిలించే వార్త) జనవరి 27: ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులను లాగిన్ లో అధికారులు ఎప్పటికప్పుడు చూడాలని, ఇంకనూ చూడవలసిన కాలం లో ఎప్పుడు చూసినా సున్నా కనపడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలతో మరియు ఎమ్మార్వోలతో పలు రెవిన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూప్రతి రోజు లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసు లు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. పిజిఆర్ఎస్ లో పదే పదే దరఖాస్తులు పెట్టేవారు , అలవాటుగా ప్రతి వారం పెట్టేవారి వివరాలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# శ్రీ సత్య సాయి జిల్లాలో బాల్య వివాహాల నిలుపుదలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు.



పుట్టపర్తి,(కదిలించే వార్త) జనవరి 27: శ్రీ సత్య సాయి జిల్లా నందలి 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకి 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకి బాల్యవివాహము చేయడం చట్టరీత్యా నేరము అందుకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా కూడా విధించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ చేతన్ టి ఎస్, ఎస్ ఐ ఎ ఎస్. వారి ఆదేశాలు మేరకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ శ్రీ సత్య సాయి జిల్లా నందలి ప్రాజెక్టు డైరెక్టర్ గారి కార్యాలయంలో బాల్యవివాహాల నిలుపుదలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ వారిని ఆదేశించడం అయినది. ఈ శ్రీ సత్య సాయి జిల్లాలో బాలవివాహమునకు సంబంధించి సమాచారం తెలిస్తే 08555-289610 మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కూడా సమాచారము తెలియజేసి సంబంధిత అధికారులతో మాట్లాడి అలాంటి బాల్య వివాహాలను నిలుపుదల చేయడం జరుగుతుంది. ఎవరికైనా బాల్య వివాహాలకు సంబంధించి సమాచారం తెలిస్తే పైన తెలిపిన ఫోన్ నెంబర్స్ కు ఫోన్ చేయాలని కోరుకుంటున్నాము.జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమం మరియు సాధికారత అధికారిని శ్రీ సత్య సాయి జిల్లా.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన.

## -జిల్లా కలెక్టర్ టీ.ఎస్ చేతన్.



ధర్మవరం, (కదిలించే వార్త) జనవరి 27: ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉన్న ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ భద్రపరిచే గోడౌన్ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సోమవారం తనిఖీ చేశారు. గోడౌన్కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం,గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. జిల్లా కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం ఎమ్మార్వో , కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చైతన్య, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఆంజనేయులు, టిడిపి పార్టీ మహబూబ్ బాషా, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మైసూరు మహారాజా చేతుల మీదుగా అవార్డు అందుకున్న విజయ సాయికుమార్.



మైసూరు (కదిలించే వార్త) జనవరి 27: గత 30 సంవత్సరాలుగా అనేక సామాజిక ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం నిలుపుకున్న సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైనటువంటి రాయల్ ఇన్స్పైర్ ఎక్సెన్స్ అవార్డు ను ఈరోజు మైసూర్ మహారాజా ప్యాలెస్ నందు మైసూర్ మహారాజా ఎక్సెన్సీ శ్రీ ఎదువీర కృష్ణ దత్త చామరాజ్ వడియార్ చేతుల మీదుగా అందుకున్నారు. రాజావారు సాయి ట్రస్టు సేవలను గురించి తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా మహారాజ వారు మాట్లాడుతూ సేవ అనేది ఎవరైనా చేయవచ్చునని కేవలం డబ్బు ఉంటేనే చేయగలము అని అపోహ విడిచి చేయాలని తపన ఉంటే ప్రతి ఒక్కరూ సేవ చేయవచ్చునని మన జీవితంలో సేవ అనేది ఒక భాగం కావాలని అన్నిటికీ ప్రభుత్వ మీద ఆధారపడకుండా ప్రతి ఒక్కరూ తమ శక్తి కొద్దీ తోటి వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాన్ ఇండియా సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ మరియు సీఈవో అద్దంకి రాజా తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాట్లాడుతూ రాజా గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జీవితంలో ఒక మరుపురాని ఘట్టమని ముఖ్యంగా మహారాజా ప్యాలెస్ ను ఫోటోలో చూడడమే తప్పఇక్కడికి రావడం అనేది ఎంతో అదృష్టమని రాజావారితే కలిసి హైటి ప్రోగ్రాం లో పాల్గొనడం ఎంతో ఆనందమని ఆయన అన్నారు. ఇంతటి చక్కని అవకాశం కలిగించిన భగవంతునికి నాకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.



# డీయస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు మధు రెడ్డి



కడప (కదిలించే వార్త) జనవరి 27: మన రాష్ట్రంలో చివరిసారిగా డీయస్సీ నోటిఫికేషన్ 2018 వ సంవత్సరంలో వచ్చింది. అప్పటినుండి ఒక్క డీయస్సీ కూడా రాలేదని ని యువ నాయకుడు మధు రెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగులు డియస్సిని నమ్ముకుని కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారన్నారు. గత 6 సంవత్సరాల నుంచి కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకొని, పరీక్షకు సన్నద్ధమవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. డీయస్సీ అభ్యర్థులు తమ నెలవారి ఖర్చులను సంవత్సరాల నుంచి తల్లిదండ్రులను అడగలేక , పరీక్షను వదలలేక సతమతమవుతున్నారని వారిని ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ విడుదల చేసి ఆదుకోవాలన్నారు. ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా మెగా డీయస్సీని ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేవలం 2 నెలల్లోనే డీయస్సీ ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత జూలైలో మళ్లీ టెట్ నోటిఫికేషన్ ను ఇచ్చారు. 2024 నవంబర్ నెలలో టెట్ ఫలితాలను ప్రకటించిన మరుసటి రోజే , డీయస్సీ నోటిఫికేషన్ ను ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ నవంబర్ నెలలో డీయస్సీ నోటిఫికేషన్ రాలేదన్నారు. మళ్లీ తెరమీదకు ఎస్సీ వర్గీకరణ సమస్య రావడంతో నోటిఫికేషన్ మరింత ఆలస్యం అవుతున్నది.ఇలా ఏదో రకంగా నిరుద్యోగులను మోసంచేస్తున్నారన్నారు. ప్రభుత్వం త్వరగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి , విద్యా సంవత్సరం ప్రారంభం లోగా భర్తీ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ

## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి తెలంగాణా వర్కింగ్ కమిటీ చైర్మన్ మధుకర్..



కడప(కదిలించే వార్త) జనవరి 27:గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణా రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ కారుకూరి మధుకర్ ఆధ్వర్యంలో దండేపల్లి మండలంలోని ముత్యంపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 20 మంది పిల్లలకి ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి అడుగుజాడల్లో సామాజిక సేవలో ముందున్నమని తెలిపారు. మన హక్కుల పరిరక్షణ... మన భాధ్యత అని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను కచ్చితంగా పాఠశాలకు పంపాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తే దేశానికి బలం అని అన్నారు.. విద్యార్థులు, యువతే దేశానికి సమాజానికి పట్టుకొమ్మలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ బత్తుల వెంకటేష్, మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ చేన్న కిరణ్ కుమార్, రాచర్ల రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకతి మల్లయ్య, వందన తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత వల్లూరు ఏఎస్ఐ ప్రసాద్..



వల్లూరు (కదిలించే వార్త) జనవరి 27: మండల పరిధిలోని పుష్పగిరి గ్రామంలో అక్రమ మద్యం బాటిళ్లను పట్టుకున్న వల్లూరు పోలీసులు, వారి వివరాల మేరకు వల్లూరు మండలం పుష్పగిరి గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో సీఐ రోషన్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని 12 బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్న ఏఎస్ఐ ప్రసాద్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం మండల పరిధిలో ఎక్కడ అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు..

# ఈ ప్రభుత్వం మైనార్టీలకు ఏ కష్టం రానివ్వదు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

## అనంతపురంలో ఖాజీగా ముల్ల మహ్మద్ జైద్

## అర్బన్ కార్యాలయంలో రాజపత్రం అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## మైనార్టీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) జనవరి 27: తెలుగుదేశం ప్రభుత్వం మైనార్టీలకు ఏ కష్టం రానివ్వదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలో ఖాజీగా ముల్ల మహ్మద్ జైద్ నియమితులయ్యారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మహ్మద్ జైద్ కు రాజపత్రం అందజేశారు. ముస్లిం మత పెద్దలు, పలువురు ఇమామ్ ల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. తనను ఖాజీగా నియమించినందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి జైద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఇమామ్ లను ఖాజీలుగా నియమిస్తున్నామన్నారు. మైనార్టీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నామని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఈప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీలకు కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూసిందని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తూ.. మైనార్టీలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం ఉంటుందన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మైనారిటీ నాయకులు తాజుద్దిన్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, టిడిపి మైనార్టీ నాయకుడు జెఎం బాషా, మైనార్టీ మత పెద్దలు మహమూద్ హాఫీజ్ సాబ్, జాఫర్ హాఫీజ్ సాబ్, ముఫ్తీ ముదస్సిర్, ఇర్షాద్ మౌలానా, ఇర్ఫాన్ మౌలానా, రియాజ్ మౌలానా మరియు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ వర్కర్స్ కి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తా

## నేషనల్ ఎలక్ట్రిక్ డే సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ

## నగరంలో ఎలక్ట్రికల్ అండ్ ప్లంబిగ్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవం

## మీకు ఏ కష్టం వచ్చినా 247 అందుబాటులో ఉంటానన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 27: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ఎలక్ట్రికల్ వర్కర్స్ కు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానని... ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు. నేషనల్ ఎలక్ట్రిక్ డే అలాగే టౌన్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న వరసిద్ధి వినాయక ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎలక్ట్రికల్ వర్కర్స్, ప్లంబర్స్ తమకు కమిటీ హాల్ కావాలని విజ్ఞప్తి చేయగా ఇప్పటికే మున్సిపల్ అధికారుల దృష్టికి మీ సమస్యను చర్చించామని కచ్చితంగా వీలైనంత త్వరగా కమిటీ హాల్ కు స్థలం కేటాయిస్తారని భవన నిర్మాణాన్ని కూడా ప్రారంభించే విధంగా చొరవ తీసుకుంటానన్నారు. అలాగే ఎలక్ట్రికల్ వర్క్ చాలా ప్రమాదకరమని ఏమాత్రం చిన్న అజాగ్రత్తగా ఉన్న ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందన్నారు. అందుకే ఇలాంటి వారి కోసం ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ఎలక్ట్రికల్ వర్కర్, ప్లంబర్ పిల్లలకు విద్య విషయంలో రాయితీలు ఉండే విధంగా కూడా చూస్తానన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టర్లు మీకు ఉపాధి దొరికే విధంగా కూడా చొరవ తీసుకుంటానన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకొస్తున్నారని జిల్లాలో సోలార్ విండ్ మిల్స్ చాలా వస్తున్నాయన్నారు. 15వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని ఇందులో ఏమైనా ఉద్యోగ అవకాశాలు మీ పిల్లలకు వచ్చే విధంగా, మెయింటెనెన్స్ వర్క్స్ మీకు వచ్చే విధంగా చూస్తానన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా 247 అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ అసోసియేషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి ప్రకాష్, అనంతపురం టౌన్ అధ్యక్షుడు రవి కుమార్, ఉపాధ్యక్షుడు డి. బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటెల స్వామిదాస్, టిడిపి నాయకులు గోపాల్ గౌడ్, సెక్రటరీ నాగరాజు, జాయింట్ సెక్రటరీలు భాస్కర్ యాదవ్, చంద్ర శేఖర్, కమిటీ మెంబర్లు షాషా, తిప్పేస్వామి, నరసింగా, హాజీవలి, గురుమూర్తి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దగ్గుపాటి నీ కలిసిన

### అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేషు, గూగుడు కుళ్ళాయిస్వామి దేవస్థాన ఈవో శోభ



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 27: అనంతపురం జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేషు నాయుడు, గూగుడు కుళ్ళాయిస్వామి దేవస్థాన ఈవో శోభ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుంటూరులో సోమవారం జరిగిన రాష్ట్ర బీసీ మంత్రుల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత







గుంటూరు, (కదిలించే వార్త) జనవరి 27: మంత్రి సవితతో పాటు పాల్గొన్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు



కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు రామానుజనేయులు, గల్లా మాధవి, శ్రావణ్ కుమార్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పలువురు బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు తదితరులు అన్న ఎన్టీఆర్ తోనే బీసీలకు న్యాయం జరిగిందన్న మంత్రి సవిత ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు అన్నింటా ప్రాధాన్యమిస్తున్నారన్న మంత్రి సీఎస్, డీజీపీ, టీటీడీ చైర్మన్ వంటి కీలక బాధ్యతలను బీసీలకు అప్పగించారన్న మంత్రి బీసీలను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ ద్వారా యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపిన మంత్రి సవిత బీసీలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ తో పాటు సీఎం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడిన మంత్రి సవిత మంత్రి సవితను ఘనంగా సత్కరించిన బీసీ సంఘ నాయకులు

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి..

### – మడకశిరలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సీఎంకు వివరించిన ఎమ్మెల్యే



వెలగపూడి, (కదిలించే వార్త) జనవరి 27: రాష్ట్రముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు రాష్ట్ర సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామితో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన ఎం.ఎస్.రాజు నియోజకవర్గ సమస్యలను వివరించారు. నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. మడకశిర నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. (మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు వారి కార్యాలయం నుండి జారీ....)

# 267 సార్లు రక్తదాతకి గుంతకల్ లో ఘనంగా సన్మానం





గుంతకల్ (కదిలించే వార్త) జనవరి 27: గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు హైదరాబాద్ వాసి బ్లడ్, ప్లేట్లెట్స్, వైట్ బ్లడ్ సెల్స్, మరియు ప్లాస్మా మొత్తం కలిపి 267 సార్లు దానం చేసిన వ్యక్తి గోపరాజు శ్రీనివాస రావ్ 2025 నుండి తెలుగు రాష్ట్రంలలో ప్రతి నెల ప్రతి జిల్లా రక్తదాతలను కలవనున్నారు ఈ రాష్ట్ర పర్యటన లో భాగంగా అత్యధిక రక్తదాతలు కల్గిన మన అనంతపురం జిల్లా గుంతకల్ నుండి ప్రారంభించారు. ఈరోజు సోమవారం గుంతకల్ గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోపరాజు శ్రీనివాస్ రావ్ కి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ ఫౌండర్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి షఫీ, గౌరవ సలహాదారులు,సమాజ సేవకులు ఇస్మాయిల్ గారు, సభ్యుడు తిమ్మానచర్ల స్టేషన్ మాస్టర్ హరి ప్రసాద్, సభ్యుడు రామకృష్ణ,భారత రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్షులు ఏ. చంద్రశేఖర్,జింకల వేణుగోపాల్, భగత్ సింగ్ బ్లడ్ డోనార్స్ అధ్యక్షుడు సాకే నాగరాజు, లెజండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్, ప్రాణదాత సేవా సమితి సభ్యుడు తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ గా ఆర్. నారాయణ నాయక్ నియామకం.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 27: రాష్ట్రంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ను బలోపేతం చేయడానికి, ఉద్యోగుల సమస్య లు పరిస్కారము కోసం, ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా దక్కవలసిన హక్కుల సాధన కొరకు, ఉన్నత ఉద్యోగాలలోను, జిల్లా అధికారుల నియామకాలలో రిజర్వేషన్ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేందుకు ఒక బలమైన వేదిక అవసరం ఉంది. ఇలాంటి తరుణంలో రాష్ట్రంలో ఉన్న , మైనార్టీ ఉద్యోగుల ను ఒక తాటిమీదకు తీసుకొని వచ్చే కార్యక్రమంలో భాగంగానే రాష్ట్ర హడహాక్ కమీటీ ని మరియు వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు గారు ప్రకటించడము జరిగింది.

### రాష్ట్ర కన్వీనర్ గా, ఆర్. నారాయణ నాయక్.

కో కన్వీనర్ లుగా :-. చిట్టయ్య, వైజాగ్,. హరి కృష్ణ, విజయవాడ, . అంజి నేయులు, కడప, లక్ష్మణ్, కర్నూల్, డా. సతీష్ కుమార్, అనంతపురం, శ్రీరాములు, అనంతపురం,పామన్న యాదవ్, నంద్యాల, రాజశేఖర్, మర్రి స్వామి, అనంతపురం, చింతన్న, లను సమావేశం లో ఏక గ్రీవంగా నియమించడము జరిగింది. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ముఖ్య నేతలు, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్య నేతలు పాల్గున్నారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం, ప్రతి జిల్లా లో రిజర్వేషన్ ఉద్యోగుల కమీటీ ల ఏర్పాటు కోసం వీరు కృషి చేయడం జరుగుతుంది. ఎన్ని కయిన కమీటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు బహుమతులు అంద చేసిన టీడీపీ నాయకులు...





కనేకల్ (కదిలించే వార్త) జనవరి 27: కనేకల్ మండల పరిధిలోని పూలచెర్ల గ్రామంలోని జెడ్పిహెచ్ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాలపురం బసవరాజు ఆధ్వర్యంలో బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ పూలచర్ల నందు 500మంది విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్త బసవరాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండవ బహుమతిగా పదివేల రూపాయలు, మూడవ బహుమతిగా 5 వేల రూపాయలు , బహుమానం ఇస్తారని ప్రకటించారు. ఈ హై స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు మేలైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయం పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రిస్వామి ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి బసవరాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నగేష్ రెడ్డి. గోపాల్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం వేగవంతం అవ్వాలి

### : ఈనెల 31వ తేదీన నిర్వహించే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ ను విజయవంతం చేయాలి

### గణతంత్ర దినోత్సవ వేడుకలు బాగా నిర్వహించడం పట్ల జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, అధికారుల బృందానికి ప్రసంశలు, అభినందనలు

### : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.





అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 27: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అర్జీలను స్వీకరించారు జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, మల్లికార్జున, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించి, వారి సమస్యలు సావధానంగా వినడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి 520 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మధ్యాహ్నం రెండు గంటలలోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. కలెక్టరేట్లో పిటిషన్లను క్లుప్తంగా రాయాలని, ఈ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని, వేగంగా పిటిషన్లు రాసి ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం మరింత వేగవంతం అవ్వాలన్నారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బాగా నిర్వహించారన్నారు. మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మున్సిపల్ కార్పొరేషన్, ఏడిసిసి బ్యాంక్ శకటాలు బాగా తయారు చేసి బహుమతులు గెలుచుకున్నాయని, శకటాలు, స్టాల్స్ ఏర్పాటు బాగున్నాయని, ఇందుకు బాగా పనిచేసిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అయా శాఖల అధికారుల బృందాన్ని జిల్లా కలెక్టర్ ప్రశంసించి, అభినందించారు. స్టాల్స్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, వారికి సర్టిఫికెట్ ఇచ్చామని, పోలీసులు కూడా స్టాల్ ఏర్పాటు చేసి సైబర్ నేరాల గురించి వివరించారని, అన్ని శాఖల అధికారులు స్టాల్స్ చక్కగా ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ఈ వేడుకల్లో కొన్ని లోపదోశాలు కనిపించాయని, భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాన్ని అయినా నిర్వహించే సామర్థ్యం అధికారులకు ఉండాలన్నారు, టీం మేనేజ్మెంట్ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో బాగా పని చేస్తున్న క్షేత్రస్థాయి స్థాయిలో ఉన్న అధికారులను కూడా అభినందిస్తామన్నారు.

### 31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ :

ఈనెల 31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ ను నిర్వహించడం జరుగుతోందని, హార్టికల్చర్ డిడి, ఏపీఎమ్ఐపి పిడిలు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహణ కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కాంక్లేవ్ కు సంబంధించిన బ్రోచర్స్ తయారు చేయాలన్నారు. హార్టికల్చర్ కాంక్లేవ్ లో ఉత్పత్తిదారులు, కొనుగోలుదారులు, ఎగుమతి దారులు, ప్రొగ్రెసివ్ ఫార్మర్స్, ఎఫ్పిఓలు, యూనివర్సిటీల నుంచి శాస్త్రవేత్తలు, అనుబంధ విభాగాల నిష్ణాతులు, తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, ఉద్యాన శాఖ డైరెక్టర్ పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేట్ స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఏపీఎస్పిడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, సర్వే ఏడి రూప్ల నాయక్, ఎల్డిఎం నర్సింగరావు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డీఈవో ప్రసాద్ బాబు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసంతలత, రియాజుద్దీన్, తదితరులు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్ని మార్చింది

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు

### యువగళంకి రెండేళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు

### యువగళ పాదయాత్రే టీడీపీని అధికారంలోకి తెచ్చింది

### రెడ్ బుక్ లో పేరున్న వారిని వదిలేది లేదు..ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 27: వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా ప్రారంభించిన యువగళం పాదయాత్ర... రాష్ట్ర రాజకీయాల్ని మార్చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున సంబరాలు



జరిగాయి. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి లతో కలిసి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు భారీ స్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అరాచక పాలనను అంతమొందించేందుకు నారా లోకేష్ యువగళం ద్వారా ముందుకొచ్చారన్నారు. ఆ రోజు పాదయాత్రకు అనేక ఇబ్బందులు కలిగించారని గుర్తు చేశారు. కనీసం మాట్లాడేందుకు స్టేజ్ లు కూడా ఏర్పాటు చేయనివ్వలేదని ఎక్కడికి అక్కడ పోలీసుల ద్వారా అడ్డంకులు సృష్టించారని దగ్గుపాటి విమర్శలు చేశారు. అప్పట్లో వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి క్లీన్ స్వీప్ చేయడంతో అప్పటివరకు నిరుత్సాహంలో ఉన్న టిడిపి క్యాడర్ కు ధైర్యం వచ్చిందన్నారు. అప్పటి నుంచి రెట్టింపు ఉత్సాహంతో టీడీపీ క్యాడర్ మొత్తం పని చేసిందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారానే టిడిపి అధికారంలోకి వచ్చిందన్నారు. కూటమికి 164 సీట్లు వచ్చాయంటే.. అది నారా లోకేష్ వలనే అని ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యానించారు. మా లాంటి యువకులకు అవకాశం ఇచ్చి.. గెలిపించింది కూడా నారా లోకేషేనన్నారు. ఆయన అప్పట్లో రాసిన రెడ్ బుక్ లో పేరున్న ప్రతి ఒక్కర్నీ చట్ట ప్రకారం శిక్షిస్తున్నారని.. జైలుకు కూడా పంపుతున్నారన్నారు. నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందని.. యువగళం పాదయాత్ర అనేక సమస్యలకు పరిష్కారం చూపిందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారామ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, నగర టిడిపి అధ్యక్షుడు ముక్తియార్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మహిళా నాయకురాలు వడ్డే భవాని, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, జె.ఎమ్ భాష, తెలుగు రాష్ట్ర నాయకుడు చీరాల నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, శ్రీధర్ రాయల్, గోపాల్ గౌడ్, కృష్ణమోహన్ నాయుడు, వడ్డే వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, ఓబులేసు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగానికి సీఎం చంద్రబాబు, నారా లోకేష్ వెలుగులు తెస్తున్నారు

### దావోస్ పర్యటన విజయవంతం కావడంపై

### ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

### జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పలువురు నేతలతో కలిసి మీడియా సమావేశం

### జగన్ రెడ్డి నిర్వాకానికి పారిశ్రామిక రంగం కుదేలైంది





వారు ఐదేళ్లలో తీసుకురాలేని పెటుబడుల్ని.. 7నెలల్లో తీసుకొచ్చాం

అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 27: జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనతో... అంధకారంలో ఉన్న పారిశ్రామిక రంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెలుగులు తెస్తున్నారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఇతర టిడిపి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దావోస్ పర్యటన విజయవంతం పై హర్షం వ్యక్తం చేశారు. మైనస్ 6డిగ్రీల ఉష్ణోగ్రతలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంతో శ్రమించి రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్నారని అన్నారు. రాష్ట్రం కోసం ఎముకల కొరికే చలిని కూడా లెక్క చేయలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకురాలేని పెట్టుబడులను ఏడు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొస్తున్నారని ఆయన అన్నారు. దావోస్ లో ప్రతి పరిశ్రమికవేత్తను కలిసి.. రాష్ట్రంలో ఉన్న వనరుల గురించి వివరించి పెట్టుబడులను ఆకర్షించారన్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్ కి మాత్రమే కాకుండా... ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోనే పెట్టుబడులు పెట్టాలని ఆయన మాట్లాడిన తీరును ప్రతి ఒక్కరు ప్రశంసిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విజన్ కు మెచ్చి రాష్ట్రంలో అమలు చేస్తున్న పాలసీలకు ఆకర్షితులపై దేశ విదేశాల్లోని కంపెనీలు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నారన్నారు. గతంలో కమీషన్లకు కక్కుర్తి పడి పరిశ్రమలకు రానివ్వకుండా చేశారన్నారు. జగన్ హయంలో విశాఖ ఉక్కు పరిశ్రమ దాదాపు దివాలా తీసే స్థాయికి వెళ్లిందని కానీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చిన తర్వాత కేంద్రాన్ని ఒప్పించి 14వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారని అన్నారు. 2014 నుంచి 19 సమయంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసిన కియా పరిశ్రమ.. జిల్లాను ఆటోమొబైల్ హబ్ గా మారుస్తోందన్నారు. విజన్ 2047 లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఇంటింటికి ఒక పారిశ్రామికవేత్తను తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల లక్ష్యం అన్నారు. అందుకనుగుణంగా రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, మాజీ మేయర్ స్వరూప, రాయల్ మురళి, సింగనమల ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగు మహిళా నాయకురాలు వడ్డే భవాని తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను పస్తులు ఉంచితే... మీరు పస్తులు ఉండాల్సి వస్తుంది

### సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు, ఇతర సిబ్బందికి

### ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

### చెన్నేకొత్తపల్లి బీసీ వసతి గృహంలో సంఘటనపై తీవ్ర ఆగ్రహం

### విద్యార్థులను వార్డెన్లు సొంత పిల్లల్లా చూసుకోవాలన్న సునీత

### ప్రభుత్వం పిల్లల కోసం ఎంతో ఖర్చు చేస్తోందన్న పరిటాల సునీత

### హాస్టల్ తాత్కాలిక మరమ్మతులకు 10లక్షలు కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ హామీ



చెన్నేకొత్తపల్లి, (కదిలించే వార్త) జనవరి 27: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులను పస్తులు ఉంచి ఇబ్బందులకు గురి చేస్తే.. మీరు కూడా పస్తులు ఉంటారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులు ఆకలితో



అలమటించిన విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు ఈరోజు ప్రత్యక్ష్యంగా ఆకస్మిక తనిఖీ చేసి సంఘటనపై తీవ్రంగా స్పందించారు. సోమవారం సాయంత్రం ఆమె బిసి బాలుర, ఎస్సీ బాలికల వసతిగృహాల్ని పరిశీలించారు. మొత్తం వసతి గృహంలో ఉన్న సౌకర్యాలను, విద్యార్థులుండే ప్రతి గదిని పరిశీలించారు. టాయిలెట్స్, వంటశాలను కూడా చూశారు. అనంతరం విద్యార్థులనడిగి అన్ని అంశాలను తెలుసుకున్నారు. అలాగే స్థానికులతో కూడా సమావేశమై పలు అంశాలు తెలుసుకున్నారు. బీసీ వసతి గృహం వార్డెన్ నారాయణస్వామి హాస్టల్ కి సరిగా రాడని.. పిల్లలకు వచ్చే బడ్జెట్ ను సరిగా ఖర్చు చేయడం లేదన్న ఫిర్యాదులు చేశారు. త్రాగునీరు గొల్లపల్లి నుంచి వస్తాయని.. స్నానానికి బాత్ రూమ్స్ సమస్య ఉందన్నారు. అలాగే టాయిలెట్స్ లేక నిచ్చెన వేసుకొని కాంపౌండ్ బయటకు వెళ్తామని విద్యార్థులన్నారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ బీసీ వసతి గృహంలో ఆదివారం జరిగిన సంఘటన చాలా బాధాకరమన్నారు. వార్డెన్ పిల్లల్ని ఆకలితో ఉండేలా చేయడం సరైంది కాదన్నారు. ఇంత నిర్లక్ష్యం వహించిన వార్డెన్ పై సస్పెన్షన్ వేటు వేసినట్టు వివరించారు. ఒక విద్యార్థికి ఒక నెలకు 14వందలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. వార్డెన్ సరుకులు కొనుగోలు చేసి మెను ప్రకారం టిఫిన్, భోజనం చేయించాలన్నారు. వార్డెన్ లేనప్పుడు మరొక వార్డెన్ ఇన్ ఛార్జి గా ఉండాలి.. లేదా పిల్లలకు ఎలాంటి సమస్య రాకుండా వంట వారితో సమన్వయం చేసుకోవాలన్నారు. అలా కాకుండా నారాయణ స్వామి నిర్లక్ష్యం వహించారన్నారు. వసతి గృహంలో భవనం కూడా దెబ్బతిందని చాలా చోట్ల మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం సుమారుగా 40 లక్షల రూపాయలు ఖర్చవుతుందని దీనిపై ఇప్పటికే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు విజ్ఞప్తి చేశామని... మరోసారి దీనిపై మాట్లాడి నిధులు వచ్చేలా చూస్తామన్నారు. జిల్లా కలెక్టర్ తాత్కాలిక మరమ్మతులకు 10లక్షల వరకు మంజూరు చేస్తామని తెలిపారని, విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్న టాయిలెట్స్, ఫ్యాన్ల మరమ్మతులను వెంటనే చేయిస్తామన్నారు. తొందరలో ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహంలో లైట్లు సరిగా పని చేయలేదని చూసి వెంటనే లైట్ల సమస్య పరిష్కారానికి కొత్త లైట్స్ తెప్పించాలని స్థానిక మండల కన్వీనర్ కు సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని.. ఖర్చు విషయంలో వెనుకాడటం లేదన్నారు. తాజాగా చెన్నేకొత్తపల్లి ఎస్సీ బాలికల వసతి గృహం మరమ్మతులకు 33.80లక్షలు, ఎస్సీ బాలుర వసతి గృహానికి 32.40లక్షలు మంజూరు చేసినట్టు వివరించారు. వీటితో భవనాల మరమ్మతులు చేపడతామన్నారు. త్వరలో బీసీ వసతి గృహానికి నిధులు వస్తాయన్నారు. ప్రభుత్వం అందించాల్సినవన్నీ ఇస్తున్నా.. వార్డెన్లు, ఇతర సిబ్బంది నిర్లక్ష్యం సరికాదన్నారు. ఇక నుంచి ఇలాంటివి పునరావృతమైతే చర్యలు తీవ్రంగా ఉంటాయని పరిటాల సునీత హెచ్చరించారు....

కదిలించే వార్త తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# దావోస్‌లో ఏపీ బ్రాండ్ ధగ ధగ!

రాష్ట్రం అపారమైన అవకాశాలకు గని అని, సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, విమాన సదుపాయాలు, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని దావోస్ సదస్సులో చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఇటీవల తీసుకొచ్చిన పది పాలసీలను ఆయన తెలియజేసారు. ప్రపంచ దేశాలకు చెందిన వ్యాపార దిగ్గజాలు, వివిధ దేశాల అధినేతలు పాల్గొనే దావోస్ ఆర్థిక సదస్సు పెట్టుబడులు ఆకర్షించేందుకు అద్భుతమైన అవకాశమున్న చోటు. ఇది ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేసే అద్భుతమైన వేదిక కూడా. మేధావులు, సామాజిక కార్యకర్తలు, ఆర్థిక నిపుణులు, పాత్రికేయులు పాల్గొనే అతి కీలకమైన సమావేశం అది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం రాష్ట్రంలో పెట్టుబడులు సాధనే లక్ష్యంగా దావోస్‌లో వివిధ వ్యాపార దిగ్గజాలతో వరుస భేటీలయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేసి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించి పారిశ్రామికీకరణను కొత్త పుంతలు తొక్కించేందుకు, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక, వ్యాపార దిగ్గజాలను ఒప్పించి రాష్ట్రానికి రప్పించడానికి భగీరథ ప్రయత్నం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్. రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల ప్రదేశమని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు ప్రతిష్ఠాత్మకమైన ప్రపంచ ఆర్థిక ఫోరాన్ని చంద్రబాబు వేదికగా చేసుకున్నారు. ఏపీ అపారమైన అవకాశాల గని అని, వ్యవసాయ ఉత్పత్తులు, 1,053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, విమాన సదుపాయాలు, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, దేశంలో మరెక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేస్తామని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ఇటీవల తీసుకొచ్చిన పది పాలసీలను దావోస్ వేదికగా ఆయన తెలియజేసారు. 74 ఏళ్ల వయస్సులో దావోస్‌లో గడ్డ కట్టే చలిలోనూ పర్యటించి దేశాధినేతలతోను, బిల్‌గేట్స్ నుంచి టాటా గ్రూపు చంద్రశేఖరన్, తదితర వ్యాపార దిగ్గజాలతో సమావేశమవుతూ ఐటీ నుంచి ఏఐ వరకు, విస్తృతంగా పెట్టుబడుల వేట సాగించారు చంద్రబాబు. మాజీ సీఎం జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దావోస్ సదస్సులో ఆంధ్రప్రదేశ్ అడ్రస్ గల్లంతు అయి రాష్ట్రం నుంచి దావోస్‌లో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం మాట దేవుడెరుగు. ఉన్న కంపెనీలను వెళ్లగొట్టడమే పనిగా జగన్ ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలు, కొత్త పెట్టుబడులకు ఉన్న అవకాశాలను దూరం చేశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి దావోస్ సదస్సులో మళ్లీ ఏపీ బ్రాండ్ ధగ ధగ లాడింది. రాష్ట్రానికి పెట్టుబడులను, కంపెనీలను ఆకర్షించే లక్ష్యంతో దావోస్ పెవిలియన్లలో వరస సమావేశాలతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విరామం లేకుండా గడిపారు. గ్రీన్, క్లీన్ ఎనర్జీకి ఏపీ గమ్యస్థానంగా మారిన తీరును దిగ్గజ కంపెనీలకు చెప్పి, సానుకూల స్పందనను రాబట్టారు. హైడ్రోజన్ హబ్, డేటా సెంటర్లు, గూగుల్ క్లౌడ్ విస్తరణ, వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిశ్రమ హోదా, ఇలా రాష్ట్రాభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తున్న విధానాన్ని దావోస్ వేదికపై ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేశారు. స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ యాజమాన్యాలతో చంద్రబాబు బృందం వరుస సమావేశాలు నిర్వహించింది. రాష్ట్రంలో రీసెర్చి సెంటర్ ఏర్పాటుకు స్విస్‌మెన్ సంస్థ ముందుకొచ్చింది. ఇన్నోవేషన్ హబ్‌లు, ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. అడ్వాన్స్‌డ్ కోటింగ్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు ఓర్లికాన్ మొగ్గుచూపింది. ఏఐ సెంటర్ల ఏర్పాటుపైనా ఆసక్తిని చూపింది. అడ్వాన్స్‌డ్ సీలింగ్ సొల్యూషన్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని ఆంగ్స్ ఫిస్టర్ సంస్థను చంద్రబాబు కోరగా, ఆ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. రీసెర్చి టెక్స్‌టైల్ యూనిట్ ఏర్పాటుకు స్విస్ టెక్స్‌టైల్స్ కంపెనీ ముందుకొచ్చింది. ప్రపంచంలోనే అదిపెద్ద సముద్రయాన రంగ సంస్థ మార్స్క్... ఏపీలోని సముద్రతీరం పట్ల ఆసక్తి చూపి త్వరలోనే పర్యటనకు వస్తామని హామీ ఇచ్చింది. విశాఖ, తిరుపతిలో కార్యకలాపాలను ప్రారంభించాలన్న చంద్రబాబు ఆహ్వానానికి సిస్కో సానుకూలంగా స్పందించింది. తిరుపతి, విశాఖలో సెమికండక్టర్ యూనిట్లను స్థాపించే విషయమై త్వరలో నిర్ణయం తెలుపుతామని దక్షిణ కొరియాకు చెందిన ఎల్జీ కెమ్ సంస్థ సీఈవో షిన్‌హక్ చియోల్ తెలిపారు. కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ రాష్ట్రంలో పండ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్‌డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సానుకూలత ప్రదర్శించింది. విశాఖ, అమరావతిలో గూగుల్ డిజైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరగా, గూగుల్ క్లౌడ్ సీఈవో కురియన్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రాన్ని పెట్రోలియం హబ్‌గా మార్చే దిశలో భాగస్వాములమవుతామని పెట్రోనాస్ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో పెప్సికో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ఛైర్మన్ స్టీవెన్ కెహొూ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆరోగ్య, విద్యారంగాల్లో కొత్త ఆవిష్కరణలకు ఏపీని కేంద్రంగా మార్చే అంశాన్ని మిలిండా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను కలిసి చంద్రబాబు చర్చించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నోస్టిక్స్‌ను నెలకొల్పేందుకూ, ఏఐ వర్సిటీ ఏర్పాటు చేసేందుకు బిల్‌గేట్స్ సమ్మతి

# రాష్ట్రాభివృద్ధిలో లోకేశ్ చెరగని ముద్ర

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**7 నెలల్లో రూ.6.33 లక్షల పెట్టుబడులకు ఒప్పందాలు**

**4 లక్షల మందికి ఉపాధి లబ్ధి**

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దావోస్ పర్యటన విజయవంతం**

**త్వరలో పలు సంస్థల సీఈవోలు, ప్రతినిధులు రాక**

**ఉనికి కోసం జగన్ విమర్శలు : మంత్రి సవిత**



అమరావతి **(కదిలించే వార్త) జనవరి 27:** టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ నిర్వహించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేశ్ చేస్తున్న కృషి సత్ఫలితాలిస్తోందని, కేవలం ఏడు నెలల కాలంలో రూ.6.33 లక్షల కోట్ల విలువైన పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారని తెలిపారు. దీనివల్ల నాలుగు లక్షలకు మందికి పైగా ఉపాధి లభించే అవకాశముందని తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. మంత్రి నారా లోకేశ్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు సోమవారంతో రెండేళ్లు గడిచిందన్నారు. ఏపీ రాజకీయ యవనికపై యువగళం పాత్ర చెరగని ముద్ర వేసిందని, రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిందని అన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3,132 కిలో మీటర్ల మేర యువగళం పాదయాత్ర సాగిందన్నారు. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలతో సంపూర్ణ విజయం సాధించిందని, గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి వేసిందని తెలిపారు. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండల్లో సైతం మంత్రి లోకేష్ పాదయాత్రను ఆపలేదన్నారు. ఎండ, వాన, తుపానులను సైతం లెక్కచేయకుండా మంత్రి లోకేష్ పాదయాత్రను కొనసాగించారన్నారు.

7నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

అధికారంలోకి వచ్చాక యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువనేత, మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ అమలుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోందని మంత్రి సవిత తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడు నెలల్లోనే రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయాన్నారు. వాటి వల్ల 4 లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్నామన్నారు. మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత కృషితో ఆర్సెలర్స్ మిట్టల్ నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టిసిఎస్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ చేపట్టిన దావోస్ పర్యటన విజయవంతమైందన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో పలు సంస్థలు, పరిశ్రమల సీఈవోలు, ప్రతినిధులు రాష్ట్రానికి రానున్నారన్నారు. ఏపీ బ్రాండ్ మరోసారి ఊపిరిపోసుకుందన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చుతున్నాం

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత 3 గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు నిర్మాణం చేపట్టామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలు కూడా అమలు చేయబోతున్నామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణకు సిద్ధమవుతున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వంద శాతం మేర అర్హులందరికీ అందచేస్తామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా ప్రతి ఇంటిలో ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి సవిత తెలిపారు.

### ఉనికి కోసమే జగన్ విమర్శలు

కేవలం ఏడు నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్, ఆయన పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ నుంచి వెళ్లిపోతున్న నాయకులను, కార్యకర్తలను అడ్డుకోలేక, తన ఉనికి కోసం లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని జగన్ పై మంత్రి సవిత విరుచుకుపడ్డారు.

# న్యూఢిల్లీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



హైదరాబాద్, జనవరి 26: కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరు కారణంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జీర్ణం కావడం లేదని.. ఈ నేపథ్యంలో ఆయనకు ఈనో ప్యాకెట్లు పంపిస్తానని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిన అనంతరం రాష్ట్రంలో సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అసహనానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పరాకాష్టగా మారారన్నారు. పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుంటే.. అవి ఎందుకు అని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశ్నించారని గుర్తు చేశారు. ఏ ఊరికి పోదామో నువ్వే డిసైడ్ చేయి.. ఒక్క లబ్దిదారుడికి అన్యాయం జరిగినా అడగాలంటూ కేటీఆర్‌కు మంత్రి పొన్నం సవాల్ విసిరారు. ఇక రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ చిత్రాలు ఉండాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేయడంపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఇందిరమ్మ పేరు పెడితే నగదు ఇవ్వారా? ఎలా ఇవ్వరో మేము చూస్తామన్నారు.

కేంద్ర మంత్రి బండికి వార్నింగ్..

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గురించి అవహేళగా మాట్లాడితే.. ఊరుకునేది లేదంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇందిరాగాంధీని గతంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్.. అపర కాళీకా మాతతో పోల్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 10 నెలల కాలంలో.. జీఎస్టీ రూపంలో రూ. 37 వేల కోట్లు కేంద్రం వసూల్ చేసిందని.. మరి అందులో తెలంగాణకు కేంద్రం ఎంత ఇచ్చిందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఎవరు ఎన్ని కుట్రలు చేసినా..

వీళ్లేమైనా దేశం కోసం ..

దీన్ దయాళ్ అంత్యోదయ, దీన్ దయాళ్ గృహ జ్యోతి వంటి పేర్లు.. ప్రభుత్వ పథకాలకు ఎందుకు పెట్టారని బీజేపీ నేతలను సూటిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. వీళ్లేమైనా దేశం కోసం ప్రాణ త్యాగం చేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని.. ఒక్క రూపాయి అయినా.. కేంద్రం నుంచి అదనంగా తీసుకు వచ్చారా? అని కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు పొన్నం ప్రభాకర్ చురకలంటించారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీని ఇంకొక్క మాటన్న భారతీయులు ఊరుకోరని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పద్మ పురస్కారంపై స్పందించిన బాలయ్య బాబు

ఇంతకీ కేంద్ర మంత్రి ఏమన్నారంటే..?

కరీంనగర్ నగర మేయర్ సంతోష్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో వారంతా బీజేపీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం ఇచ్చే ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఒక్క ఇల్లు కూడా ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని.. ఈ నేపథ్యంలో రేషన్‌కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. జనవరి 26వ తేదీన నుంచి ప్రభుత్వం మంజూరు చేసే కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధాని మోదీ ఫొటో కూడా పెట్టాల్సిందేనని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పైవిధంగా స్పందించారు.

# డ్రోన్ కనిపెట్టేస్తుంది!

**మరిన్ని అమర్చే దిశగా అడుగులు**

**తాజాగా డ్రోన్ కెమెరాలతోనూ పర్యవేక్షణ**

**నేరాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు**

- డిసెంబరు 31 రాత్రి నగరంలోని ప్రధాన జంక్షన్‌లో ఇద్దరు ద్విచక్రవాహనదారుల మధ్య వాగ్వాదం జరిగింది. అది చూసి నిమిషంలో పది మంది జనం గుమిగూడారు. మరో నిమిషంలో పోలీస్ జీపు వచ్చింది. దీంతో వెంటనే అందరూ చెల్లాచెదురైపోయారు. డ్రోన్ కెమెరా పర్యవేక్షణతోనే నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడకు చేరుకోగలిగారు. - విజయనగరంలోని ఏటీఎం వద్ద ఇటీవల తలిచే వ్యక్తులకు పోలీస్ శాఖ మూడో కన్నుతో జవాబిస్తోంది. ఒక్కోసారి గంటల వ్యవధితో చోరులను పట్టేస్తోంది. ఎక్కడికక్కడే సీసీ కెమెరాలు అమర్చడంతో పాటు డ్రోన్ కెమెరాలతో నిరంతరం అన్ని ప్రాంతాలను జల్లెడ పడుతోంది. దీంతో దొంగలు, దోపిడీదారులు, అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులెవరైనా వేగంగా పట్టుకుని కటకటాల వెనుక బంధిస్తోంది. విజయనగరం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మార్పు చెందాక ఏడాదికేడాది అతి త్వరగా విస్తరిస్తోంది. జనావాసాలు పెరుగుతున్నాయి. వాణిజ్య వ్యాపార కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతోంది. జిల్లాలోని ఇతర పట్టణాలూ పెరుగుతున్నాయి. అదే సమయంలో దొంగతనాలు పెరిగాయి. ప్రస్తుతం విజయనగరానికి సంబంధించి మూడు డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. మిగతా స్టేషన్లకు సైతం పోలీస్ శాఖ డ్రోన్లను విస్తరించే పనిలో ఉంది. జిల్లా డ్రోన్ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించింది. - గంజాయి రవాణాకు జిల్లా అడ్డాగా మారుతోంది. అదే సమయంలో నాటుసారా విక్రయాలూ జరుగుతున్నాయి. పేకాట శిబిరాలు కొనసాగుతున్నాయి. కోళ్ల పందేలు గుట్టుగా జరుగుతున్నాయి. చోరీలు, దోపిడీలు ఆగడం లేదు. వీటన్నింటినీ నివారించడం పోలీస్ శాఖకు ఏళ్లుగా సవాల్‌గా మారింది. అందుకే డ్రోన్ల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని భావిస్తోంది. జిల్లాలో డ్రోన్లు ఎగురవేసే బాధ్యతను సైబర్ క్రైం విభాగం చూస్తోంది. కొద్దిరోజుల్లో పోలీస్ శాఖకు మరికొన్ని డ్రోన్లు అందుబాటులో రానున్నాయి. ప్రస్తుతానికైతే 3 అధికారికంగా, మరో 10 ప్రైవేటు వ్యక్తులకు సంబంధించి డ్రోన్ల సేవలను వినియోగించుకుంటున్నట్టు పోలీస్‌వర్గాలు చెబుతున్నాయి. - జిల్లా కేంద్రంలో 330 సీసీ కెమెరాలను పోలీస్‌శాఖ ఏర్పాటుచేసింది. మరో



కాపుకాసిన దొంగ అమాయకంగా నటించి అక్కడకు వచ్చిన ఓ వృద్ధుడిని ఆప్యాయంగా పలకరించి అతని ఏటీఎం నుంచి డబ్బులు విత్‌డ్రా చేసి ఇచ్చాడు. ఆపై అతనికి తెలియకుండా ఏటీఎంను మార్చేసి వేరొక ఏటీఎం మిషన్ వద్దకు వెళ్లి ఖాతా ఖాళీ చేసేశాడు. ఏటీఎం సీసీ కెమెరాతో పాటు దొంగ వెళ్లిన దారిలో ఉన్న సీసీ కెమెరాల్లో కూడా దొంగ సంచరించిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. దీంతో సులువుగా దొరికిపోయాడు.

విజయనగరం, జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, నగరంపై నిఘా పెరిగింది. ఇదివరకటిలా దొంగతనం చేసి పరారీ అయిపోవచ్చునని వ్యాప్తంగా అన్ని సర్కిళ్లతో పాటు నేరాలు అధికంగా నమోదయ్యే ప్రాంతాలను డ్రోన్లతో నిరంతరం పర్యవేక్షించాలని పోలీసులు భావిస్తున్నారు. ఇటీవల అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ప్రయోగాత్మకంగా చేపట్టిన డ్రోన్ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. ఆ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది ఇటు ఉమ్మడి విశాఖ జిల్లాలో గంజాయి నియంత్రణకు సైతం పోలీస్ శాఖ డ్రోన్ల సాయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే మన జిల్లాలో కూడా డ్రోన్ల సేవలను అందుబాటులోకి తీసుకురావాలని భావించింది. డిసెంబర్ 31తో పాటు సంక్రాంతి మూడు రోజులూ 130 వరకూ ప్రైవేటు సంస్థలు, వ్యాపార వర్గాలతో ఏర్పాటు చేయించారు. మరిన్ని సీసీ కెమెరాలను త్వరలో అమర్చనున్నారు.

అన్ని స్టేషన్లకూ డ్రోన్ సేవలు

పోలీస్ శాఖలో డ్రోన్ల వినియోగం పెరిగింది. జిల్లా వ్యాప్తంగా డ్రోన్లు అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికే ప్రయోగాత్మకంగా డ్రోన్ల ప్రదర్శన చేపట్టాం. అన్ని పోలీస్‌స్టేషన్లకు ఈ సేవలను అనుసంధానిస్తాం. సైబర్ క్రైం విభాగం పర్యవేక్షణలో డ్రోన్ల వ్యవస్థ కొనసాగుతుంది. నేర నియంత్రణే వీటి లక్ష్యం.

# సోయా క్యాండిల్ ఎంత స్పెషల్ అంటే.. !




పుట్టిన రోజు, పండుగలు, ప్రత్యేక ఫంక్షన్లు ఇలా సందర్భంతో సంబంధం లేకుండా క్యాండిల్ వెలిగించడం పరిపాటి. చాలా వరకూ కరెంట్ పోయినప్పుడు కూడా కొవ్వొత్తి వెలిగిస్తాం. కానీ ప్రత్యేకంగా వెలిగించే క్యాండిల్స్ విషయానికి వస్తే వీటిలో బోలెడు రకాలున్నాయి. సోయా క్యాండిల్స్, సెంట్ సువాసనలతో రూమ్ అందాన్నే కాదు, ఆహ్లాదకరమైన సువాసనతో మనసును తేలికచేసేస్తాయి. ఖరీదులో కూడా మన క్యాండిల్స్‌కి కాస్త దగ్గరలోనే ఉంటాయి. ఈ చిన్న జార్స్ క్యాండిల్స్ చూసేందుకు ముచ్చటగా, ముద్దుగా ఉంటాయి. వీటి గురించి మరింత తెలుసుకుందాం. సోయా మైనం అనేది సోయాబీన్ మొక్కల నుంచి సేకరించిన స్వచ్ఛమైన సహజమైన మైనం. ఇది మానవ శరీరానికి హాని కలిగించని విధంగా ఉంటుంది. ధర కూడా తక్కువ, రంగు కూడా మారదు. ఈ కొవ్వొత్తుల సవాసనలు అరోమా థెరపీ, రిలాక్సేషన్, ఒత్తిడిని తగ్గించడం, ధ్యానం, మూడ్ పీస్ కోసం సరిగ్గా సరిపోతాయి. ఇది దోమలు, యాంటీ బాక్టీరియల్ , పురుగులను తిప్పి కొడుతుంది. చిరాకు నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఒత్తిడి, నిద్రలేమి, తలపోటు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మనసిక స్థితిని మెరుగుపరుస్తుంది. దీనితో ఎలాంటి శ్వాసకోశ, నాసికా అలెర్జీలు, ఆస్తమా ఇతర సమస్యలు రావు. ఈ కొవ్వొత్తి వెలిగించినప్పుడు పొగ రాదు.

## వర్షాకాలంలో ఈ పండ్లు తింటే ఎన్ని లాభాలో..

సోయా కొవ్వొత్తులు మామూలుగా మనం వాడే కొవ్వొత్తులకు వీటికీ మధ్య ఏం తేడా ఉంటుంది అన్నీ ఒకటే కదా అనుకోవచ్చు. ఈ కొవ్వొత్తులు మసిని ఇవ్వవు. జంతు ఉత్పత్తులతో తయారు చేసిన కొవ్వొత్తుల కంటే సోయా కొవ్వొత్తులు ఎక్కువసేపు ఉంటాయి. ఇవి అందం విషయంలో పారాఫిన్ కొవ్వొత్తుల కంటే అందంగా ఉంటాయి. వీటిని అందమైన ఆకారాల్లో బహుమతుల్లా తయారుచేస్తారు. గిఫ్ట్ ఐటమ్స్ కింద కూడా ఇచ్చుకోవచ్చు. సోయా కొవ్వొత్తిని స్టైల్‌కు తగినట్టుగా మార్చుకోవచ్చు.

## క్యాన్సర్, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించే రెడ్ ముల్లంగి

ఎలా తయారు చేస్తారంటే.

గాజు గిన్నెలో సోయా మైనం వేసి వేడి నీటిలో ఈ మైనాన్ని ఉంచాలి. డైరెక్ట్‌గా మంట మీద ఉంచకూడదు. అప్పుడప్పుడూ కదిలిస్తూ ఉండాలి. మైనాన్ని చిన్న గాజు కూజాలలో వేయాలి.ఈ కరిగిన మైనానికి కొద్దిగా సువాసనకోసం ఫ్లేవర్స్ కలిపితే క్యాండిల్ వెలుగుతున్నంత సేపూ మంచి వాసన చుట్టూ అల్లుకుంటుంది. కంటైనర్ మధ్యలో చిన్న మైనం ఒత్తిని ఉంచాలి. మైనపు గట్టిపడే వరకు ఉంచాలి. కంటైనర్ కదిలించకుండా అలాగే ఉంచాలి. మరిసటి రోడు ఒత్తిని కొద్దిగా కత్తిరించాలి. ఈ క్యాండిల్స్ ఫంక్షన్స్, పెద్ద మాల్స్, ఏదైనా వేడుకల్లో ప్రత్యేకంగా కనిపిస్తాయి. గమనిక: పైన పేర్కొన్న వివరాలను ఆరోగ్య నిపుణులు అందించిన సమాచారం మేరకు ఇవ్వడం జరిగింది. దీనిని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ధృవీకరించడం లేదు. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు పైన చెప్పిన సూచనలు పాటించాలి.

# పెట్టుబడుల గమ్యస్థానం తెలంగాణ

రానున్న రోజుల్లో హైదరాబాద్ మహానగరాన్ని ఏ విధంగా తీర్చిదిద్దబోతున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, మధ్యలో రేడియల్ రోడ్లు, పారిశ్రామిక క్లస్టర్లు... ఇలా అనేక అంశాలకు సంబంధించి తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రి దావోస్ వేదికగా ఆవిష్కరించారు. దావోస్ కేంద్రంగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు 2025లో గత ఏడాదితో పోలిస్తే తెలంగాణకు నాలుగు రెట్లు అధికంగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ సంస్థలు ఆసక్తి చూపించాయంటే ఆ ప్రయత్నంలో ప్రభుత్వం భారీ విజయం సాధించినట్టే. నాయకత్వ కృషి ఎంతో ఉంటే తప్ప పెట్టుబడులు రావు. నమ్మకం కలగందే పెట్టుబడులకు సంస్థలు కూడా ముందుకు రావు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 'తెలంగాణ రైజింగ్' అన్న నినాదంతో అనుసరిస్తున్న విధానాలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు దోహదపడ్డాయి. అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం దావోస్‌లో అడుగుపెట్టిన క్షణం నుంచి నిరంతరం శ్రమించింది. పరిమితమైన సమయంలో క్షణం తీరికలేకుండా ప్రపంచ దిగ్గజాలతో సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రి మాటల్లో చెప్పాలంటే 'తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించడం ద్వారా అధిక పెట్టుబడులను ఆకర్షించాం. గత ఏడాది మా ప్రభుత్వం రూపొందించిన అనుకూల విధానాలే దీనికి కారణం' అన్నారు. ఆయన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు తెలంగాణ పేరు ప్రపంచ వేదికలపై వినిపిస్తోంది. ఏకంగా రూ.1,78,950 కోట్ల విలువ చేసే పెట్టుబడులు తెలంగాణకు రావడమంటే ఆషామాషీ కాదు. వీటితో దాదాపు 50 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. దావోస్‌లో 'కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్' అన్న అంశంపై వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహించిన సదస్సులోను, 'రీఇమేజింగ్ అర్బన్ మొబిలిటీ ట్రెండ్స్, ఇన్నోవేషన్స్ అండ్ ఆపర్చునిటీస్ 2030 అండ్ బియాండ్' అన్న అంశంపై భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), హెచ్‌ఎంసీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులోను తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలు, లక్ష్యాలను ప్రపంచ దిగ్గజాల ముందు ముఖ్యమంత్రి స్పష్టంగా ఆవిష్కరించారు. కమ్యూనికేషన్ రంగంలో శరవేగంగా వచ్చిన మార్పులను అందిపుచ్చుకోవడంలో రాజీవ్‌గాంధీని, సరళీకృత ఆర్థిక విధానాలతో దేశానికి మార్గనిర్దేశకులైన పీవీ నరసింహారావును, అలాగే హైదరాబాద్‌లో ఐటీ రంగ విస్తరణకు చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలు, హైదరాబాద్ ఒక మహానగరంగా విస్తరించడానికి విస్తృతమైన మౌలిక సదుపాయాలు కల్పించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లాంటి నేతలు చూపిన బాటను కొనసాగిస్తామని, దేశాన్ని ఐదు ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి సంకల్పానికి తెలంగాణ వంతుగా నిలబడతామనీ దావోస్‌లో రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. మూడు పార్టీలకు చెందిన ముగ్గురు ముఖ్యమంత్రులు ఒకే వేదికపైన మాట్లాడిన సందర్భంలో కూడా రేవంత్‌రెడ్డి తన వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీపడతామన్నారు. మూడు రాష్ట్రాల నుంచి గలగలా పారే కృష్ణా, గోదావరి నదులతో పోలుస్తూ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా మూడు రాష్ట్రాలూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన నాయకుడు రేవంత్‌రెడ్డి. ఆ మాటలు ప్రపంచ ఆర్థిక సదస్సు మోడరేటర్ సమీర్ శరణ్‌నే కాదు.. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలను కూడా ఆకర్షించాయి. మూడు రోజుల దావోస్ పర్యటనలో రేవంత్‌రెడ్డి ఇదే ఒరవడిని కొనసాగించారు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఆయన స్పీడ్ ఒక అసెట్. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం గత ఏడాది కాలంలో దూరదృష్టితో అమలు చేస్తున్న ప్రణాళికలు పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగిస్తున్నాయి. కొత్తగా డేటా సెంటర్ల ఏర్పాటు లేదా విస్తరణకు ఆయా సంస్థలు చొరవ చూపడానికి అదీ ఒక కారణమే. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో శరవేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను అందరికన్నా ముందుగా అందిపుచ్చుకుని హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి సదస్సును నిర్వహించడమే కాకుండా, ప్రత్యేకంగా ఏఐ సిటీ నిర్మించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆ రంగంలో విస్తరించాలన్న సంస్థల్లో విశ్వాసాన్ని పెంచింది. హైదరాబాద్ కేంద్ర బిందువుగా డేటా సెంటర్లను నెలకొల్పడానికి ఐటీ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయంటే, అందుకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా నిలుస్తున్న తీరు ఆయా సంస్థలకు నమ్మకం కలిగిస్తున్నది. ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీల మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాలను అందిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు పెరగడం, కాలుష్య కారక వాహనాలను తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో అర్థమవుతుంది. మూసీ ప్రక్షాళన కూడా హైదరాబాద్ నగర భవిష్యత్తుకు ఒక బృహత్తరమైన ప్రణాళిక. కొందరు కావాలని కూల్చివేతలుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేసినప్పటికీ మరో వంద సంవత్సరాల పాటు హైదరాబాద్ కాలుష్య రహిత, పర్యావరణ హితమైన నగరంగా విలసిల్లాలని చేపట్టిందే మూసీ పునరుజ్జీవం. కాలుష్య కాసారంగా మారిన మూసీని ప్రక్షాళన చేసి, ఈ మహానగర నీటి అవసరాలను తీర్చడమే కాకుండా, నల్గొండ ప్రజల సాగునీరు వంటి అనేక విషయాలతో ముడిపడిన అంశాలను దావోస్ వేదికగా ముఖ్యమంత్రి వివరించారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ మహానగరాన్ని ఏ విధంగా తీర్చిదిద్దబోతున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, మధ్యలో రేడియల్ రోడ్లు, పారిశ్రామిక క్లస్టర్లు... ఇలా అన్ని విషయాలకు సంబంధించి తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రి దావోస్ వేదికగా ఆవిష్కరించారు. ప్రపంచ వేదికల్లో తెలంగాణ ఇమేజ్‌ని పెంచాలన్న ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో పెట్టుబడులను కొందరు హేళన చేస్తున్నారు. అయితే, రాష్ట్రానికి మంచి చేస్తున్నారా లేక రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నారా అన్నది ప్రజలు గమనిస్తూ ఉంటారు. హైదరాబాద్‌లో ఉన్న కంపెనీతో దావోస్‌లో ఒప్పందమేంటని కొందరు వ్యంగ్య ధోరణులు ప్రదర్శిస్తున్నారు. వారి హయాంలోనూ అదే జరిగినా, మరిచిపోయి నిస్సిగ్గుగా తెరమీదకు వస్తుంటారు. నిజానికి హైదరాబాద్‌కు చెందిన ఒక కంపెనీ తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్‌లలోనూ విస్తరణకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేసింది. ఆయా ప్రభుత్వాల నుంచి లభించే ప్రోత్సాహకాలు, అవకాశాలు, అపాయింట్‌మెంట్స్... ఒకటేమిటి అనేకానేక అంశాలు ఇందులో ఇమిడి ఉంటాయి. వీటన్నింటికీ దావోస్ ఒక వేదికగా నిలుస్తుంది. తమిళనాడులో ఆ రాష్ట్రానికి సంబంధించిన ఏదైనా ఒక సమస్య తెరమీదకొస్తే ఆ రాష్ట్రంలో రాజకీయ పార్టీలన్నీ ఒకే వేదికపైకి వస్తాయి. తెలంగాణలోనూ ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి, పునర్నిర్మాణంలో కలిసి రావాలని, అనుభవంతో కూడిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రతిసారీ అంటుంటారు. ప్రపంచ పటంలో తెలంగాణ, హైదరాబాద్‌లు ఉండాలని అందరూ ఆకాంక్షించాలి. పెట్టుబడులు వస్తున్నాయంటే హర్షించాలి. 'మా పోటీ... ప్రపంచంతో' ఈ మాట అనాలంటే ఎంతో దూరదృష్టి, ధైర్యం కావాలి. మార్గనిర్దేశం చేసే శక్తి, సామర్థ్యాలు ఉండాలి. తెలంగాణ అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించడానికి




# వామ్మో.. చలి!

- -10 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- -నాలుగు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు
- -ఉదయం, సాయంత్రం వేళల్లో అధికమవుతున్న తీవ్రత
- -ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్న జనం
- -వృద్ధులు, పిల్లలకు తప్పని ఇబ్బందులు




మంచిర్యాల, : జిల్లాలో నాలుగు రోజులుగా చలి విజృంభిస్తోంది. క్రమేపీ ఉష్ణోగ్రతలు తగ్గుతుండటంతో ప్రజలు చలిబారిన పడుతున్నారు. ఈ యేడు ఇప్పటి వరకు లేని విధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో మరింతగా చలి పెరుగుతుండటంతో ఇళ్లనుంచి బయటకు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ముఖ్యంగా రాత్రుళ్లు ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతల్లో కూడా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఉదయం 9గంటల వరకు కూడా చలి ప్రభావం ఉండటంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. సాయంత్రం 6గంటల నుంచే చలి ప్రభావం కనిపిస్తోంది. శీతల గాలుల కారణంగా పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఉత్తర ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం అధికంగా ఉంటోంది.

## ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు..

ఒకేసారి చలి తీవ్రత పెరగడంతో ముఖ్యంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉదయం, రాత్రి షిఫ్ట్‌లకు వెళ్లే సింగరేణి కార్మికులతోపాటు కూరగాయలు, పాలు విక్రయించి జీవనం సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులపైనా చలి ప్రభావం అధికంగా ఉంటోంది. విపరీతమైన చలి కారణంగా సింగరేణిలో గైర్హాజరు శాతం క్రమంగా పెరుగుతోంది. పాలు, కూరగాయల వ్యాపారులు తెల్లవారుజామున ఐదు గంటలకే బయటకు వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం 10గంటల వరకు కూడా రోడ్లపైకి జనాలు వచ్చేందుకు సాహసించడం లేదు. కాగా విపరీతంగా పెరిగిన చలి కారణంగా వృద్ధులు, పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వృద్ధులు, పిల్లలను అవసరమైతే తప్ప...ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లకుండా చూడాలని పేర్కొంటున్నారు.

## పొగమంచుతో వాహన చోదకుల ఇబ్బందులు..

విపరీతమైన చలికి తోడు పొగమంచు కారణంగా వాహన చోదకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ మంచుతో కప్పబడి ఉండటంతో ఉదయం ఎనిమిది గంటలకు కూడా లైట్ల వెలుతురులో వాహనాలను నడపాల్సి వస్తోంది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ఆయా ఏరియాల్లో చలితీవ్రత అధికంగా ఉంటోంది. ఇళ్లలో ఫ్యాన్లు పూర్తిగా బంద్ చేసినప్పటికీ రాత్రి వేళల్లో అధికంగా కురుస్తున్న మంచు కారణంగా చలికి వణికి పోవాలసిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయం ఎనిమిది గంటలు దాటితే తప్ప.. సూర్యుడు ఉదయించడం లేదు.

## జిల్లాలో 10.2డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు..

జిల్లాలో బుధవారం 10.2డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కోటపల్లి మండలం తపాల్‌పూర్‌లో అత్యల్పంగా 10.2డిగ్రీల ఉషోగ్రతలు నమోదుకాగా, జైపూర్ మండలంలో 10.7 డిగ్రీలు, వేమనపల్లి మండలం నీల్వాయిలో 10.8డిగ్రీలు, జన్నారం మండలంలో 10.9డిగ్రీలు, కోటపల్లి మండలం దేవులవాడలో 11.0డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# తెగుళ్లను తెలుసుకుంటుంది.. పరిష్కారాలు చూపుతుంది..

- చిత్రాలు పంపితే చీడపీడల గుర్తింపు
- కేంద్ర ప్రభుత్వ ఎన్‌పీఎస్ఎస్ మొబైల్‌యాప్‌తో అనేక లాభాలు




సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది.. వ్యవసాయంలోనూ ప్రస్తుతం అనేక ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా సెల్‌ఫోన్ వచ్చాక ప్రతీది అరచేతిలోనే తెలిసిపోతోంది. పంటల రక్షణకు సస్యరక్షణ చర్యలు ఎలా చేపట్టాలో సెల్‌ఫోన్ ద్వారా తెలుసుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందుకు అనుగుణంగా స్మార్ట్ ఫోన్‌లో పంటల రక్షణ చర్యలపై ఎన్‌పీఎస్ఎస్ అనే ఆప్ విడుదల చేసింది. వాంకిడి, : పంటలను ఆశించే చీడపీడల నివారణకు సత్వర సలహాలు, సూచనలు పొందడానికి వీలుగా కేంద్రప్రభుత్వం ఓయాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. వ్యవసాయశాఖ పరిధిలోని డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్, స్టోరేజ్ కార్యాలయం, ఐసీఏఆర్ శాస్త్రవేత్తల సహకారంతో నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం(ఎన్‌పీఎస్ఎస్) పేరిట జాతీయ చీడపీడల నిఘావ్యవస్థ అనే మొబైల్‌యాప్‌ను సిద్ధం చేసింది. దీన్ని రైతుల దరికి చేర్చే బాధ్యతను కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రానికి అప్పగించారు. జిల్లాలో కొంతమంది రైతులను ఎంపిక చేసి వారికి మొబైల్‌యాప్‌పై అవగాహన కల్పిస్తున్నారు.

- చిత్రాలు పంపితే చీడపీడల గుర్తింపు..

ఈ యాప్‌లో ప్రధానంగా మూడు విభాగాలు ఉన్నాయి. చీడపీడల గుర్తింపు విభాగం(పెస్ట్ ఐడెంటిఫికేషన్ మాడ్యుల్), చీడపీడల నిఘావిభాగం(పెస్ట్ సర్వైలెన్స్ మాడ్యుల్), సలహాల విభాగం (అడ్వైజరీ మాడ్యుల్) చీడపీడల గుర్తింపు విభాగంలో 61పంటలకు సోకే చీడపీడలు, తెగుళ్లను గుర్తించవచ్చు. రైతు నేరుగా మొబైల్ ద్వారా పురుగు లేదా తెగుళ్ల చిత్రాన్ని తీసి యాప్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే పురుగు లేదా తెగులును గుర్తించి దాని లక్షణాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల సమాచారాన్ని అందజేస్తుంది. చీడపీడల నిఘా విభాగంలో ప్రస్తుతానికి వరి, పత్తి, సోయా, మిర్చి, మొక్కజొన్న, వంగ, దానిమ్మ, ఆపిల్, అరటి, ద్రాక్ష, మామిడి, కంది, చెరకు, టమాట, మినుము, గోధుమ పంటలలో కీలకమైన పురుగులు, తెగుళ్ల ఉధృతి సమాచారాన్ని సమోదు చేయవచ్చు. రాబోయే కాలంలో మిగిలిన పంటలను కూడా చేర్చే అవకాశామున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ విభాగంలో క్వాంటిటేటివ్, క్వాలిటేటివ్ అనే రెండు భాగాలున్నాయి. క్వాంటిటేటివ్ భాగంలో ఎంపికచేసిన రైతులకు యాప్ ఐడీ, పాస్‌వర్డ్‌ను అధికారులు అందజేస్తారు. వారు మాత్రమే ఈ భాగాన్ని ఉపయోగించవచ్చు. ఇక క్వాలిటేటివ్ భాగంలో ఐడీ, పాస్‌వర్డ్ అవసరం లేకుండానే ఉపయోగించే అవకాశం ఉంటుంది. ఇక మూడోది సలహాల విభాగంలో రైతుల ఎన్‌పీపీఎస్ వెబ్‌పోర్టల్ నుంచి నిపుణుల సలహాలను చూడవచ్చు.

- ప్రయోజనాలు ఇలా..

- ఈ యాప్‌వల్ల సకాలంలో చీడపీడలను గుర్తించి నివారణకు సత్వర సమాచారాన్ని పొందవచ్చు. రైతులకు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరిగి తద్వారా లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుంది. - పురుగుల వ్యాప్తిని త్వరగా కనిపెట్టి నిరోధించ వచ్చు. - ఒక ప్రాంతంలోని ముఖ్య పంటల్లో ఉన్న చీడపీడల చారిత్రక సమాచారం నమోదు ద్వారా రాబోయే రోజుల్లో పంటల సంరక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుంది. - చీడపీడలు, తెగుళ్ల సమాచారం అందుబాటులో ఉంచడం ద్వారా విధానకర్తలు వ్యవసాయరంగానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. రైతులు సద్వినియోగం చేసుకోవాలి.. మిలింద్ కుమార్, ఏడీఏ, వాంకిడి చీడపీడల నివారణకు, సత్వర సలహాలు, సూచనలు పొందడానికి వీలుగా కేంద్రప్రభుత్వం ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. అనేకపంటలలో కీలకమైన పురుగులు, తెగుళ్ల ఉధృతి సమా చారం ఈ యాప్‌లో ఉంటుంది. రైతు నేరుగా మొబైల్ ద్వారా పురుగు లేదా తెగుళ్ల చిత్రాన్ని తీసి యాప్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే గుర్తించి దాని లక్షణాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల సమాచారాన్ని అందజేస్తుంది. రైతులు పండించే పంటల దిగుబడులు పెంచేందుకు అనుకూలమైన ఈ యాప్‌ను రైతులు

# ఇది త్యాగం కాదు... బాధ్యత



కల్నల్‌తో కాపురమంటే ఎడబాట్లు, త్యాగాలూ తప్పవు. నిరంతరం ప్రమాదాలతో చెలగాటాలూ తప్పవు. అయినా, ఆ వృత్తిని భర్తతో సమానంగా ప్రేమించడంతో పాటు, అటు కుటుంబానికీ, ఇటు నటనా జీవితానికీ సమ న్యాయం చేస్తున్నారు 'లక్కీ భాస్కర్' చిత్రంలో నటించిన గాయత్రి భార్గవి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆమె 'నవ్య'తో పంచుకున్న జీవితానుభావాలివి... మాది హైదరాబాదే! ప్రస్తుతం కుటుంబమంతా ఇక్కడే ఉంది. మాకు ఇద్దరు మగ పిల్లలు. పెద్ద బాబు అక్షజ్ భావిక్‌కు 18 ఏళ్లు. చిన్న బాబు కృతిక్ భావిక్‌కు ఎనిమిదేళ్లు. పెళ్లయ్యే నాటికి డిగ్రీ వరకే చదివినా, పెళ్లి తర్వాత చదువును కొనసాగించి ఎమ్‌ఎ, ఎమ్‌ఫిల్ చేయగలిగాను. అదే సమయంలో టివిలో కూడా పని చేశాను. భోపాల్, అసోం, బెంగుళూరు... ఇలా విక్రమ్‌తో ఎక్కడకు వెళ్లినా ఆ ప్రాంతాల్లోని అనాథాశ్రమాలకు వెళ్లి పిల్లలకు ఉచితంగా చదువు చెప్పేదాన్ని. ఆయన కూడా తన తీరిక సమయాల్లో పిల్లలకు గణితం బోధించేవారు. లక్కీ భాస్కర్'తో నాకు మంచి గుర్తింపు వచ్చింది. హీరోయిన్ మీనాక్షిది కూడా సైనిక కుటుంబమే! దాంతో మేమిద్దరం వెంటనే కలిసిపోయాం. సినిమా చివరివరకూ నేనెంతో ఎంజాయ్ చేశాను. మా అబ్బాయి దుల్కర్ సల్మాన్ అభిమాని. దాంతో షూటింగ్ సమయంలో మా వారు బాబును వెంటబెట్టుకుని సెట్‌కు వచ్చారు. ఆయనకు మా ప్రొడక్షన్ భోజనం తినిపించాం. ఆ వాతావరణాన్ని ఆయన చాలా బాగా ఎంజాయ్ చేశారు. విక్రమ్ సుబ్రహ్మణ్యం... మావారు. ఆర్మీలో రెండో తరానికి చెందినవారు. మా మామయ్యగారు, ఆడపడుచు కూడా సైన్యంలో పని చేశారు. హిమనీనదాల దగ్గరకు వెళ్లిన తొలి బృందాల్లో మావారు కూడా ఉన్నారు. అప్పటివరకూ యుద్ధ సమయంలో తప్ప సైనికులెవరూ అక్కడకు వెళ్లేవారు కారు. పాకిస్తాన్, భారత్ సరిహద్దులోని హిమాలయ ప్రాంతంలో ఆరు నెలల గడపడం మొదలుపెట్టిన మొదటి బృందాలతో ఆయన కూడా వెళ్లారు. అప్పట్లో అక్కడ ఎలాంటి సదుపాయాలూ ఉండేవి కావు. ఉత్తరాలే ఏకైక కమ్యూనికేషన్. దాంతో మేమందరం ఆయనకు ఉత్తరాలు రాసేవాళ్లం. మేం రాసిన ఉత్తరం ఆయనకు చేరడానికి 15 రోజులు పడుతుంది. అయితే అప్పట్లో ఆయనకు నేనొక మంచి స్నేహితురాలిని మాత్రమే! చెన్నైలోని మా కజిన్ క్లాస్‌మేట్ ఆయన. అలా ఆయనతో పరిచయం ఏర్పడింది. ఓ సందర్భంలో ఆయన హైదరాబాద్ వచ్చారు. విక్రమ్‌కు హైదరాబాద్‌లో స్నేహితులు లేరు కాబట్టి కంపెనీ ఇవ్వమని మా కజిన్ అడగడంతో ఒకట్రెండు సార్లు కలిశాను. అలా మా స్నేహం మరింత పెరిగింది. అది ప్రేమగా మారిందనే విషయం, కలిసి 'బార్డర్' సినిమాకు వెళ్లినప్పుడు తెలిసింది. సినిమాలో సైనికుల కష్టాలు చూసి నేను కళ్లనీళ్లు పెట్టుకుంటూ ఉంటే, ఆయనేమో పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చారు. కానీ అప్పటికి నేనింకా చిన్నదాన్ని. ఇంట్లో ఒప్పుకోరని అభ్యంతరం చెప్పాను. ఆ తర్వాత చాలా కాలం పాటు మా మధ్య ఉత్తరాలు, ఫోన్ కాల్స్ కొనసాగాయి. ఆ తర్వాత డిగ్రీ పూర్తి చేసేనాటికి ఆయన ఒక కోర్సు కోసం హైదరాబాద్ ఈమ్‌ఇ సెంటర్‌కి వచ్చి ఇక్కడే మూడేళ్లు ఉండిపోయారు. ఆ సమయంలో పెద్దల అంగీకారంతో మేమిద్దరం 2004లో పెళ్లితో ఒక్కటయ్యాం.

## ఆ కొరతలు తప్పవు

సైనికుడి భార్యగా ఆయనతో నాకున్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైనదని చెప్పాలి. సగటు మహిళల్లాగే భర్తతో కలిసి కుటుంబ వేడుకలు, పండుగలు జరుపుకోవాలని నేనూ ఆశపడుతూ ఉంటాను. కానీ అలా అన్నిసార్లూ సాధ్యపడేది కాదు. టూర్లూ, షికార్లూ వీలుపడేవి కావు. పిల్లల పుట్టినరోజులు కూడా ఆయన లేకుండా జరుపుకోవలసి వస్తూ ఉండేది. అయితే పెళ్లికి ముందే సైనికుల జీవితాల పట్ల కొంత అవగాహన ఉండడంతో నేనెప్పుడూ దాన్నొక కొరతగా భావించలేదు. దేశాన్ని కాపాడే బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న విక్రమ్ అంటే నాకెంతో గౌరవం. ఆయన మాతో కలిసి ఉండే కొద్ది రోజులూ ఆనందంగా గడుపుతూ ఉంటాం. ఆయన అప్పుడప్పుడూ తన సైనిక అనుభవాలను నాతో పంచుకునేవారు. అయితే ముఖ్యమైన విషయాలే తప్ప తాను పాల్గొనే కొన్ని రహస్య మిషన్స్ గురించి చర్చించేవారు కారు. కొన్ని సందర్భాల్లో తనకెదురైన ప్రమాదకరమైన సంఘటల గురించి చాలా కాలం తర్వాత ఎంతో తాపీగా, యధాలాపంగా చెప్పేవారు. ఆయన చెప్తున్న విషయాలు విన్నప్పుడు గుండె ఝల్లుమనేది. ఓ సందర్భంలో హిమపాతం నుంచి తృటిలో తప్పించుకున్నాననీ, మరో సందర్భంలో చెవి పక్క నుంచి తుపాకీ గుండు దూసుకువెళ్లిందనీ నాతో చెప్పారు. ఇలాంటివి విన్నప్పుడు ఒక సగటు భార్యగా భయాందోళనకు లోనయ్యేదాన్ని.

## అదే చివరిసారి అనుకున్న సందర్భం

సైనికుల భార్యల జీవితాలు తీగ మీద నడక చందం. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు. ఇక ఆయనను చూడడం ఇదే చివరిసారి అనుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అప్పటికి మా పెళ్లై ఆరు నెలలు. ఓ రోజు అకస్మాత్తుగా సైన్యం నుంచి ఆయనకు పిలుపొచ్చింది. రాత్రికి రాత్రే సైనికులందరూ వెళ్లిపోయారు. వెళ్లినవాళ్లు ప్రాణాలతో తిరిగొస్తారనే నమ్మకం లేదు. పాస్‌పోర్టులు, బ్యాంక్ పాస్‌బుక్స్ చేతికి అందించి, తిరిగి రాకపోతే ఏం చేయాలో వివరిస్తుంటే విపరీతంగా భయపడిపోయాను. సినిమాల్లో తప్ప, నిజ జీవితంలో సైనికుల జీవితాలు ఎలా ఉంటాయో ఏమాత్రం అవగాహన లేని నేను గుండెలదురుతూనే ఆయనను సాగనంపాను. అయితే సినిమాల్లోలా సైనికులను ఏడుస్తూ సాగనంపే సన్నివేశాలు నిజ జీవితంలో ఉండవు. సంతోషంగా హారతిచ్చి, బొట్టు పెట్టి పంపిస్తాం. భయం, బాధ ఉన్నా, వాటిని మనసులోనే దాచుకుని దేశ ప్రజల భద్రత కోసం ప్రాణాలకు తెగిస్తున్న భర్తలను హుందాగా సాగనంపుతాం! వాళ్లు వెళ్లిపోయిన తర్వాత సైనికుల భార్యలుగా మేమందరం ఎంతో బాధ్యతగా నడుచుకుంటాం! పిల్లలూ, పెద్దల బాగోగులు చూసుకోవడంతో పాటు కంటోన్మెంట్లలోని జవాన్ల భార్యాపిల్లలను చూసుకోవలసిన బాధ్యత కూడా పైఅధికారుల భార్యలకు ఉంటుంది. కల్నల్ భార్యగా నేనలాంటి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉంటాను. మేమందరం ఒకే కుటుంబంలా కలిసిమెలిసి జీవిస్తూ ఉంటాం.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710